
# జనవాహిని

ప్రచురణ, తెలంగాణ, సంపుటి -08 సంచిక -50 శనివారం -18-11-2023 పేజీలు -4. వెల రూ.2/-

**మొదటి పది నిమిషాలు**

8లో

# అధికారంలోకి రాగానే కులగణన

- ఆరుగ్యారెంటీలను అమలు చేస్తాం
- మహిళల ఖాతాల్లో 2500 వేస్తాం
- బిఆర్ఎస్, బిజెపిలు ఒక్కటే
- ప్రజల తెలంగాణ దొరలచేతుల్లో బందీ
- వరంగల్ ప్రచారంలో కాంగ్రెస్ నేత రాహుల్





వరంగల్,నవంబర్17 **జనవాహని**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కులగణన చేడతామని కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. ప్రజల కోసం ఇచ్చిన తెలంగాణ దొరల పాలయ్యిందని అన్నారు. వరంగల్ రుద్రమదేవి కూడలిలో శుక్రవారం ఏర్పాటు చేసిన బహిరంగసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తామని చెప్పారు. ఎక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైనా ఆ రాష్ట్రంలో ప్రతిపైసా పేదలకే వెళ్తుందన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహిళల బ్యాంకు ఖాతాలో ప్రతి నెల రూ.2,500 వేస్తామని. రైతులకు రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని చెప్పారు. విద్యార్థుల చదువు, కోచింగ్ కోసం యువ వికాసం కింద రూ.5 లక్షలు ఇస్తామని, చేయూత పథకం కింద వృద్ధులు, వితంతువులకు ప్రతి నెల రూ.4 వేలు ఇస్తామన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలపై తొలి మంత్రివర్గంలోనే నిర్ణయం తీసుకొని సంతకాలు పెట్టిస్తామని వివరించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ కేవలం కొందరి కేసమే పని చేస్తున్నాయని విమర్శించారు. కేంద్రంలో ప్రధాని నరేంద్రమోదీ తన మిత్రుడు అదానీకి లబ్ధి చేకూరేలా పని చేస్తుంటే, సీఎం కేసీఆర్ తన కుటుంబ సభ్యులకు లాభం చేకూరుస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబం కోసం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఇవ్వలేదని విమర్శించారు. దళితులు, మైనారిటీలు, అణగారిన వర్గాలు లాభపడతాయని ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు కాంగ్రెస్ ఆమోదం తెలిపిందన్నారు.

రాష్ట్రంలో అన్ని వర్గాలకు అన్యాయం జరుగుతోందని, కేవలం కేసీఆర్ కుటుంబానికి మాత్రమే న్యాయం జరుగుతోందని విమర్శించారు. తెలంగాణాలో ముఖ్యంగా వెనుకబడిన సామాజిక వర్గాలకు అన్యాయం జరుగుతోందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కులగణన

- మిగతా 2లో పేజీలో







2లో

# రాష్ట్రంలో భూ తగాదాలకు పరిష్కారం

- భూ రికార్డులను ఆధునీకరిస్తున్నాం
- భూహక్కులను అందచేసిన సిఎం జగన్
- చంద్రబాబు హయాంలో పట్టించుకోలేదని విమర్శలు

# కాంగ్రెస్ పార్టీ దోకాబాజ్ పార్టీ

- తెలంగాణను ఊడగొట్టి ఇక్కడి ప్రజలను 58 ఏండ్లు ఏడిపించిన పార్టీ
- 1969లో ఉద్యమం చేస్తే 400 మందిని కాల్చిచంపిన పార్టీ : ముఖ్యమంత్రి కేసీఆర్
- 3, 14 ఏండ్లు కొట్లాడితే తెలంగాణ ఇచ్చేందుకు ముందుకు



2లో



# ఫిలిప్పీన్స్‌లో భారీ భూకంపం

## పరుగులు తీసిన జనం

ఫిలిప్పీన్స్ , ఫిలిప్పీన్స్ మరోసారి భారీ భూకంపంతో కంపించి పోయింది. శుక్రవారం దక్షిణ ఫిలిప్పిన్స్ మిందానో ప్రాంతంలో రిక్టర్ స్కేల్‌పై 6.9 తీవ్రతతో ఈ భూకంపం సంభవించిందని జర్మనీ రిసెర్చ్ సెంటర్ ఫర్ జియోసైన్సెస్ తెలిపింది.భూకంప కేంద్రం 10 కిలోమీటర్ల లోతులో ఉందని పేర్కొంది. అయితే, పసిఫిక్ సునామీ హెచ్చరికల కేంద్రం మాత్రం సునామీ వచ్చే అవకాశం లేదని, భూకంప నష్టంపై తక్షణ సమాచారం ఏదీ లేదని ప్రకటించింది. అయితే అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఫిలిప్పీన్స్ సిస్మోలజీ ఏజెన్సీ సూచించింది.తాను ఇప్పటివరకు చూసిన వాటిల్లో ఇదే బలమైన భూకంపం అని షియా లేరాన్ తెలిపారు. దీంతో జనం భయాందోళనలతో పరుగులు తీశారని చెప్పారు. భూకంప కేంద్రం నుండి 200 కిలోమీటర్ల దూరంలో ఉన్న దావో సిటీలో జరిగే సమావేశానికి ఆమె హాజరుకానున్నారు

# తెలంగాణ కోసం పదేళ్లుగా కష్టపడ్డా

## ఎవడో మళ్లీ వస్తే ఆగం అవుతాం..ఆలోచించండి

## కష్టమంతా బూడిదలో పోసిన పన్నీరు అవుతుంది

## పరకాల ప్రచారంలో సిఎం కెసిఆర్



పరకాల,నవంబర్17**జనవాహని**తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు ఈ పదేండ్లు ఎంతో కష్టపడ్డాం అని, తలసరి ఆదాయంలో రాష్ట్రం నంబర్‌వన్‌గా నిలిచిందని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. మరి ఇప్పుడు ఎవడో వస్తే, వానికి ఓటు వేస్తే.. ఈ పదేండ్లు పడ్డ కష్టం బూడిదలో పోసిన పన్నీరు కావాల్నా..?ఆలోచించండని కేసీఆర్ సూచించారు. పరకాల నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాదలో కేసీఆర్ పాల్గొని చల్లా ధర్మారెడ్డికి మద్దతుగా ప్రసంగించారు.తెలంగాణను అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలిచేందుకు పది ఏండ్ల నుంచి మేం కష్టపడ్డాం.. తెలంగాణ రాష్ట్రం వచ్చిననాడు తలసరి ఆదాయంలో మన ర్యాంకు 19, 20 ఉండే. మేం

# కాంగ్రెస్ పాలనలో భూ కబ్జాలు, దందాలు, పైరవీకారులదే హవా

- ధరణి పోర్టల్‌తో రైతుల జీవితాల్లో వెలుగులు
- కాంగ్రెస్ వస్తే మళ్లీ కష్టాలు కొనితెచ్చుకున్నట్లే
- వచ్చే రోజుల్లో మరింత అభివృద్ధి
- కాంగ్రెస్ 55 ఏళ్ల పాలనను ఎవరూ మర్చిపోవద్దు : సిఎం కెసిఆర్

వివరాలు 2లో



# జనసేనతోనే మా పయనం

- వచ్చే ఎన్నికల్లో కలిసే పోటీ చేస్తాం
- టిడిపితో పొత్తు కేంద్ర కమిటీ చూసుకుంటుంది
- వైసిపి అవినీతి,అక్రమాలపైనే మా పోరాటం
- ఏపీ బిజెపి అధ్యక్షురాలు పురంధేశ్వరి విమర్శ



నెల్లూరు,నవంబర్17 **జనవాహని**

ఆంధ్రప్రదేశ్ లో జరగనున్న అసెంబ్లీ, సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ, జనసేన కలిసే వెళ్తాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి తెలిపారు. ఏపీలో జనసేనతో పొత్తులో ఉన్నామని స్పష్టం చేశారు. అయితే టీడీపీతో పొత్తు ఇతర అంశాలపై బీజేపీ అగ్రనాయకత్వం ఎన్నికలకు ముందు నిర్ణయం

# ఎతెలంగాణ కోసం పదేళ్లుగా కష్టపడ్డా

(మొదటి పేజి (తరువాయి)



పడ్డ కష్టానికి తలసరి ఆదాయంలో ఇవాళ ఇండియాలో తెలంగాణ నంబర్ వన్‌లో ఉంది. ఒకప్పుడు కరువుతో గొడగొడ ఏడ్సిన తెలంగాణ ఇది. భీవండికి బతుకపోయిన తెలంగాణ ఇది. కానీ అనేక మంచి కార్యక్రమాలు చేపట్టిన తర్వాతఇవాళ 3 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిస్తుంది. ఇంకా చిన్న చిన్న ప్రాజెక్టులు పూర్తయితే నాలుగు కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించి, దేశానికే అన్నం పెట్టే తెలంగాణ తయారైతది. మరి మేం ఈ పదేండ్లు పడ్డ కష్టం బూడిదలో పోసిన సన్నీరు కావాల్నా..? ఇదే ప్రగతి కొనసాగాలంటే బీఆర్ఎస్సే ఉండాల్నా..? అనేది మీరు చర్చించి, నిర్ణయించాలి. అనేక సంక్షేమ కార్యక్రమాలు, మంచి పనులు బీఆర్ఎస్ చేసింది. ఇవన్నీ మీ కండ్ల ముందున్నాయి అని కేసీఆర్ తెలిపారు. తెలంగాణలో వ్యవసాయాన్ని నిలబెట్టాలని చెప్పి.. అనేక కార్యక్రమాలు అమలు చేశాం. రైతు బాగుంటేనే దేశం బాగుంటది.. గ్రామాలు మంచిగా అయితవని కఠినమైన నిర్ణయాలు తీసుకొని కొన్ని కార్యక్రమాలు అమలు చేసుకున్నాం. గతంలో ప్రాజెక్టు కింద నీళ్లు పారితే పన్నులు వసూళ్లు చేసేవారు. ఇవాళ నీటి తిరువా పన్ను లేదు. బకాయిలు రద్దు చేశాం. 24 గంటల నాణ్యమైన కరెంట్ ఇస్తున్నాం. రైతుబంధు పథకాన్ని పుట్టించి, పెట్టుబడి అందిస్తున్నాం. అదృష్టం బాగాలేక రైతు చనిపోతే 5 లక్షలు బీమా ఇస్తున్నాం. పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేస్తుంది. ఇవన్నీ మీ కండ్ల ముందు జరుగుతున్నాయి అని కేసీఆర్ తెలిపారు. కేసీఆర్‌కు పని లేదు.. రైతుబంధు ఇచ్చి డబ్బులు వేస్ట్ చేస్తున్నారని కాంగ్రెస్ నేతలు అంటున్నరు. 10 వేల రైతుబంధును 16 వేలకు తీసుకుపోతాం. ఎప్పుడంటే చల్లా ధర్మారెడ్డి గెలిస్తే. అదే విధంగా 24 గంటల కరెంట్ అవసరం లేదని రేవంత్ అంటుండు. 3 గంటలు చాలు అంటుండు. పొలం ఎలా పారుతది అంటే 10 హెచ్‌పీ మోటార్ పెట్టుకోవాలని అంటుండు. దానికి సొమ్ము ఎవ్వడు ఇవ్వాలా..? నీ అయ్యా ఇవ్వాలా..? 30 లక్షల మోటార్లు ఎవరు మార్చాలా..? నోట్లకెల్లి ఉట్టిగా మాట్లాడితే అయిపోతదా..? నెత్తా కత్తా.. ఏది పడితే అది మాట్లాడితే ఎట్ల.. ఇది వాళ్ల వైఖరి అని కేసీఆర్ తెలిపారు. పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఉత్తమమైన మనిషి.. ప్రజల ఫీలింగ్ ఉన్న మనిషి అని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రశంసించారు. ధర్మారెడ్డి ఉత్తమమైన మనిషి, ప్రజల ఫీలింగ్ ఉన్న మనిషి. ఆయన ఎవరి తెరుగు పోయేటోడు కాదు. నియోజకవర్గం పనే అడిగే వ్యక్తి. వ్యక్తిగత పనులు అడగలేదు. చలివాగు ప్రాజెక్టు కావొచ్చు, కాలువలు కావొచ్చు. దేవాదుల నీళ్ల విషయం కావొచ్చు. ఎస్సారెస్పీ నీళ్ల విషయం కావొచ్చు. ఇవే నాతో మాట్లాడిండు తప్ప వ్యక్తిగత పనులు అడగలేదు. ఇలాంటి మంచి అభ్యర్థిని గెలిపిస్తే రైతుబంధు 16 వేలు అయితది.. 24 గంటల కరెంట్ ఉంటది.. అన్ని విధాలా పరకాల అభివృద్ధి జరుగుతది. పరాకల అభివృద్ధి విషయంలో ఏం కావాలంటే అది చేసి పెట్టే బాధ్యత నాది. వేరోడు వస్తే మళ్లీ ఆగమాగం అవుతది. పాలిచ్చే బర్రెను అమ్ముకొని దున్నపోతును తెచ్చుకున్నట్లు అవుతది. లేనిది మెడకు తుండ కట్టుకున్నట్టు అవుతది. ఏది సమంజసం..? ఏది న్యాయం..? ఏ వైపు పోతే మంచిదని ఆలోచించాలి. మీ భవిష్యత్ మీ చేతుల్లో ఉంటది కాబట్టి నిర్ణయం చేస్తే మంచిది అని కేసీఆర్ సూచించారు. గతంలో తండాలను పంచాయతీలు చేసింద్రా..? ఎన్నేండ్లు కొట్లాడినా చేయలేదు. చివరకు బీఆర్ఎస్ తండాలను గ్రామ పంచాయతీలుగా చేసింది. మీరు మంచి వస్త్ర పరిశ్రమ తీసుకొచ్చారు.. కాకతీయ మెగా టెక్స్ టైల్స్ పార్కు ఇక్కడకు రావడం చాలా సంతోషం. చాలా





మంది మా పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని ధర్మారెడ్డి చెబుతుండ్రు. నిజంగా చాలా లాభం జరుగుతది. పరకాలకు ఏదో కోర్టు అడిషనల్‌గా అవసరం ఉంది. మీరు అనుకుంటే అయ్యే పని అంటున్నడు. అదే అయ్యే పని అయితే పరకాలలో పెట్టిస్తా తప్పకుండా. న్యాయవాద మిత్రులకు మనవి చేస్తున్నా. హైకోర్టు చీఫ్ జస్టిస్‌తో మాట్లాడి కోర్టు తెప్పించే ప్రయత్నం చేస్తాను అని కేసీఆర్ హామీ ఇచ్చారు.

## అధికారంలోకి రాగానే కులగణన

(మొదటి పేజి (తరువాయి)



చేపడతామని చెప్పారు. ఏఏ కులాలు వెనకబాటుకు గురయ్యా యో తెలుసుకొని అందుకు అనుగుణంగా బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారుదేశంలోని పరిస్థితులను అర్థం చేసుకోవడానికి భారత్ జోడో యాత్ర చేపట్టినట్లు రాహుల్ చెప్పారు. కన్యాకుమారి మొదలుకొని కశ్మీర్ వరకు పాదయాత్ర చేశానని, ఆ సమయంలో ఆర్ఎస్ఎస్, బీజేపీ ప్రజలను ఏ విధంగా విభజించి పాలిస్తున్నాయో అర్థమైందన్నారు. ఇండియా ప్రేమ, త్యాగం, పోరాటాలకు నిలయమని, విద్వేషాలు రగిలించే దేశం కాదన్నారు. కానీ బీఆర్ఎస్, బీజేపీ దేశాన్ని, ప్రజలను విభజించు పాలించి సూత్రాన్ని అమలు చేస్తున్నాయంటూ మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని, ఒకరు ఢిల్లీలో పనిచేస్తే, మరొకరు తెలంగాణలో పనిచేస్తున్నారని, అవసరానికి రెండు పార్టీలు ఒకదానికొకటి సహకరించుకుంటున్నాయని విమర్శించారు. తెలంగాణలో బీజేపీ నాయకులు కొన్నాళ్లు హడావిడి చేశారని, ఇప్పుడు ఎందుకు చప్పుడు చేయడం లేదని ప్రశ్నించారు. రెండు పార్టీలు కుమ్మక్కు అయ్యాయని తెలంగాణలో బీఆర్ఎస్‌ను గెలిపించడానికి బీజేపీ పనిచేస్తోందని విమర్శించారు. లోక్‌సభలోనూ ఈ రెండు

పార్టీలు కలిసిమెలిసి ఉన్న విషయాన్ని తాను గమనించానని చెప్పారు. బీజేపీ ప్రవేశ పెట్టిన అన్ని బిల్లులకు బీఆర్ఎస్ మద్దతు ఇచ్చిందని రాహుల్ ఆరోపించారు. అలాగే ఎంఐఎం సైతం ఆ పార్టీలకు కొమ్ముకాస్తుం దని విమర్శించారు. ఏ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బీజేపీతో కొట్లాడుతుందో అక్కడ ఎంఐఎం అభ్యర్థులను నిలబెడుతుందని విమర్శించారు. బీజేపీ నుంచి డబ్బులు తీసుకొని కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పనిచేస్తుందని మండిపడ్డారు. తెలంగాణలో కేసీఆర్‌ను, ఢిల్లీలో నరేంద్ర మోదీని గద్దె దింపడమే కాంగ్రెస్ లక్ష్యం అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ దోకాబాజ్ పార్టీ

కరీంనగర్,నవంబర్17 కాంగ్రెస్ పార్టీ దోకాబాజ్ పార్టీ అని, ఉన్న తెలంగాణను ఊడగొట్టి ఇక్కడి ప్రజలను 58 ఏండ్లు ఏడిపించిన పార్టీ అని ముఖ్యమంత్రి కేసీఆర్ మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్‌లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ ప్రసంగించారు. తెలంగాణ ఉద్యమం మొదలైనప్పటి నుంచి ఎన్నో విజయాలకు కరీంనగర్ గడ్డ కేంద్ర బిందువుగా ఉన్నదని సీఎం గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ఉద్యమానికి, ప్రజలకు, వ్యక్తిగతంగా తనకు ఎన్నో విజయాలను అందించిన కరీంనగర్ గడ్డకు తాను శిరసు వంచి నమస్కరిస్తున్నానని చెప్పారు. 'ఈ సభ జరుగుతున్న ఎస్ఆర్ఆర్ కాలేజీ గ్రౌండ్‌కు ఒక ప్రత్యేకత ఉన్నది. తెలంగాణ ఉద్యమ చరిత్రలో 2011, మే 17న మొట్టమొదటి సింహగర్జన సభ ఈ కాలేజీ వేదికగానే జరిగింది. తెలంగాణ రాష్ట్రం తీసుకరాకపోయినా, ఉద్యమాన్ని విరమించినా నన్ను రాళ్లతో కొట్టి చంపండి అని నాడు జరిగిన సభలో నేను చెప్పిన. ఆ సభకు ఎవరూ ఊహించనంత మంది వచ్చి జయప్రదం చేశారు. గంగుల కమాలకర్ చెప్పినట్లు దళితబంధు, రైతుబంధు, రైతు బీమా లాంటి అనేక మంచి కార్యక్రమాలను కరీంనగర్ వేదిక నుంచే ప్రారంభించుకున్నాం. తెలంగాణ ఉద్యమానికి, తెలంగాణ ప్రజలకు, వ్యక్తిగతంగా నాకు అనేక విజయాలను అందించిన ఈ కరీంనగర్ మట్టి నేను శిరసు వంచి నమస్కరిస్తున్నా' అని చెప్పారు. 'కాంగ్రెస్ పార్టీ దోకాబాజ్ పార్టీ. ఉన్న తెలంగాణను ఊడగొట్టి మనలను 58 ఏళ్లు ఏడిపించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ. 1969లో ఉద్యమం చేస్తే 400 మందిని కాల్చిచంపిన పార్టీ. 2004లో మనతో పొత్తుపెట్టుకుని రాష్ట్రంల, కేంద్రంల అధికారంలోకి వచ్చింది.

ఆ తర్వాత ఆర్నెళ్లకో, ఏడాదికో తెలంగాణ ఇవ్వకుండా కాంగ్రెస్ నేతలు దోకా చేశారు. 13, 14 ఏండ్లు కొట్లాడితే తెలంగాణ ఇచ్చేందుకు ముందుకొచ్చారు. తర్వాత మళ్లీ వెనుకకు పోయారు. అంతేగాక టీఆర్ఎస్ పార్టీని చీల్చే ప్రయత్నం చేశారు. దాంతో కేసీఆర్ శవయాత్రనో, తెలంగాణ జైత్రయాత్రనో ఏదో ఒకటి జరగాలని నేను ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన. ఆ దీక్ష కూడా ఈ కరీంనగర్ గడ్డనే వేదికైంది. నన్ను అలుగునూ చౌరస్తాలో అరెస్టు చేసి ఖమ్మం జైల్లో పెట్టారు.

ఇలాంటి అనేక ఉద్యమ ఘట్టాల్లో ప్రథమ స్థానంలో ఉండేది కరీంనగర్ మట్టి, కరీంనగర్ గడ్డ' అని సీఎం కరీంనగర్ నేలపై తనకున్న అపారమైన ప్రేమను చాటుకున్నారు. 'ఇక్కడి నుంచే ఉద్యమం మొదలైంది కాబట్టి ఇక్కడ నేను రెండు విషయాలు చెప్పదల్చుకున్నా. ఒక దేశమైనా, రాష్ట్రమైనా బాగుందా.. లేదా..? అని చూసేందుకు రెండు కొలమానాలు ఉంటాయి. అందులో ప్రధానమైనది తలసరి ఆదాయం.

2014లో తెలంగాణ ఏర్పడినప్పుడు తలసరి ఆదాయంలో దేశంలో మన ర్యాంకు పంతొమ్మిదో, ఇరవైయ్యో ఉండె. పదేళ్ల బీఆర్ఎస్ పాలన తర్వాత నా తెలంగాణ 3.18 వేల తలసరి ఆదాయంతోటి దేశంలోనే నెంబర్ 1గా ఉన్నది. కడుపు నోరు కట్టుకుని, ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తున్నం కాబట్టి ఇయ్యాల ఈ స్థాయికి వచ్చినం. రెండో గీటురాయి తలసరి విద్యుత్ వినియోగం. 2014లో తలసరి విద్యుత్ వినియోగం 1,122 యూనిట్లు ఉండె. దేశంలో మన ర్యాంకు ఎక్కడో ఉండె. ఇప్పుడు 2,040 యూనిట్ల తలసరి విద్యుత్ వినియోగంతోటి దేశంలో మనమే నెంబర్ 1గా ఉన్నాం' అన్నారు.

# జనసేనతోనే మా పయనం

(మొదటి పేజి (తరువాయి)

తీసుకుంటుందని వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని ఆరోపించారు. వైసీపీ అవినీతి, అక్రమాలు, అరాచకాలపై పోరాటం చేస్తామని దగ్గుబాటి పురంధేశ్వరి వెల్లడించారు. నెల్లూరు జిల్లాలో దగ్గుబాటి పురంధేశ్వరి శుక్రవారం పర్యటించారు. ప్రజా సంక్షేమాన్ని, అభివృద్ధిని వైసీపీ ప్రభుత్వం గాలికొదిలేసి కక్ష పూరిత రాజకీయాలతో కాలం గడుపుతోందని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని ప్రశ్నిస్తే ఇతర పార్టీలతో సంబంధాలు అంటగట్టడం. ..కేసులు పెట్టి వేధించడం దారుణం అని పురందేశ్వరి అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అన్ని కార్యక్రమాలకు కేంద్రమే నిధులి స్తోందని వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వం సొంతంగా చేస్తున్న పని ఒక్కటీ కూడా లేదని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని ప్రశ్నించడం విపక్షాల హక్కు అని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో గతుకుల రోడ్లతో ప్రజలు



అవస్థలు పడుతున్నారని... పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వడం లేదని విమర్శించారు. మరోవైపు వైసీపీ ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేస్తోందని ధ్వజమెత్తారు. ఏపీలో కుంభకోణాలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని పురందేశ్వరి వెల్లడించారు.జనసేన పార్టీతో కలిసి వెళ్తామని పురందేశ్వరి చెబుతున్నప్పటికీ.. జనేసన పార్టీ మాత్రం ఇప్పటికే టీడీపీతో పొత్తును ఖరారు చేసుకుంది. నియోజకవర్గ స్థాయి వరకూ సమన్వయం కోసం సమావేశాలు నిర్వహిస్తున్నారు. రెండు పార్టీల నేతలు కలిసి పని చేసేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. అయితే ఎక్కడా బీజేపీని కలుపుకుని పోవాలని అనుకోవడం లేదు. బీజేపీ గురించి పట్టించుకోవడం లేదు. బీజేపీ నేతలు కూడా రెండు వర్గాలుగా విడిపోయారు. తెలంగాణ ఎన్నికల్లో టీడీపీ పోటీ చేయడం లేదు. మొదట జనసేన ఒంటరిగా పోటీ చేయాలని అనుకుంది. కానీ తర్వాత బీజేపీతో పొత్తుల ప్రతిపాదనలు రావడంతో అంగీకరిచింది. మొత్తంగా ఎనిమిది స్థానాల్లో పోటీ చేస్తున్నారు. పోటీ అయితే చేస్తున్నారు కానీ.. ప్రచారాలు చేయడం లేదు. అక్కడ టీడీపీ మద్దతు ఇస్తుందో లేదో తెలియదు. అధికారికంగా ఎలాంటి ప్రకటనలు చేయలేదు. అందుకే ఎన్నికల ఫలితాల తర్వాత ఏపీలోనూ పొత్తుల అంశంపై బీజేపీ వైపు నుంచి కొన్ని చర్యలు ప్రారంభమయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. సార్వత్రిక ఎన్నికలు దగ్గర్లోనే ఉండే అవకాశం ఉండటంతో వేగంగా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

## కాంగ్రెస్ పాలనలో భూ కబ్జాలు, దందాలు, పైరవీకారులదే హవా

కరీంనగర్,నవంబర్17 : పైరవీకారులు, దళారీలు, భూకబ్జాల దందాతో కాంగ్రెస్ వస్తుంది.. దయచేసి రైతులు అప్రమత్తంగా ఉండాలి అని ముఖ్యమంత్రి కేసీఆర్ సూచించారు. కరీంనగర్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని గంగుల కమలాకర్‌కు మద్దతుగా ప్రసంగించారు. ధరణి పోర్టల్ ద్వారా అద్భుత ఫలితాలు వచ్చాయి. భూముల పంచాయితీలు తగ్గాయి. మునుపటి లాగా పైరవీకారులకు, దళారులకు ఆస్కారం లేకుండా పోయింది. రైతుబంధు డబ్బులు ధరణి పోర్టల్ ద్వారా మీ ఖాతాలో వచ్చి పడుతున్నాయి. మీరు పెట్టుబడికి వాడుకుంటున్నారు. ఇవాళ కాంగ్రెస్ పార్టీ ధరణి రద్దు చేస్తామని మాట్లాడుతోంది. ధరణి రద్దు చేస్తే అడ్డగోలుగా లంచాలు, పైరవీకారులు, దళారులు. కాంగ్రెస్‌కు అధికారం వస్తే ధరణిని బంగాళాఖాతంలో వేస్తరట. మరి రైతుబంధు డబ్బులు ఎలా వస్తాయి. మళ్లా పైరవీకారులు, దళారులు.. మళ్లీ మొదటికి వస్తది అని కేసీఆర్ తెలిపారు. వడ్లు పండించడంలో తెలంగాణ పంజాబ్‌ను దాటిపోయి దేశంలో నంబర్ వన్ అయిందని కేంద్రం ప్రకటించింది. పంటలు దిగుబడి పెంచి, ఆదాయం పెంచి పేదలను ఆదుకుంటూ ముందుకు పోతుంటే కాంగ్రెస్ నాయకులు అడ్డు పడుతున్నారు. రైతులోకం సిరీయస్‌గా ఆలోచించాలి. రాష్ట్రాన్ని ఆర్థికంగా పటిష్టం చేశాం. వ్యవసాయాన్ని పటిష్టం చేశాం. రైతుల ముఖాలు వెలుగుతున్నాయి, అప్పులు తీరిపోయాయి. దళారీల బాధ తప్పింది. పట్టణాలు, గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయి. చెట్లు నరుడుకు తప్ప గతంలో చెట్లు నాటారా..? కరీంనగర్‌లో ఒకప్పుడు అడవి ఉండే.. మొత్తం అమ్మేసి కరగనాకేసింద్రు. బీఆర్ఎస్ వచ్చిన తర్వాత చట్టం తెస్తే 7 శాతం గ్రీన్ కవర్ పెరిగింది. మంచి వర్షాలు కురుస్తున్నాయి. దీన్ని మళ్లీ చెడగొడుతాం. పైరవీకారులను తెస్తాం.. భూకబ్జాలు మొదలు పెడుతాం అని దందాతో కాంగ్రెస్ వస్తుంది. దయచేసి రైతాంగం, కరీనంగర్ ప్రజలు ఆలోచించాలి అని కేసీఆర్ సూచించారు. బీఆర్ఎస్ పార్టీ పుట్టిందే తెలంగాణ కోసం, ప్రజల హక్కులు కాపాడటం కోసం. కాంగ్రెసోళ్లు 50 ఏండ్లు పరిపాలించారు. వాళ్ల కాలంలో ఏం జరిగిందో మన కండ్ల ముందరనే ఉంది. మంచి, సాగు నీళ్లు లేవు. కరెంట్ లేదు. రైతులు, చేనేతల ఆత్మహత్యలు, వలస పోవుడు వంటివి ఉన్నాయి. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు, మూడు నెలలు మేధోమదనం చేసి ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు పోతున్నాం. అదే కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రాన్ని పట్టించుకోలేదు. ఉన్న తెలంగాణను ఊడగొట్టి ఆంధ్రాలో కలిపారు. ప్రజలను పిట్టల్లా కాల్చి చంపారు. లక్షల మందిని జైల్లో పెట్టారు. మళ్లీ పొత్తు పెట్టుకుని 15 ఏండ్లు ఏడిపించారు. ప్రలోభాలు పెట్టే ప్రయత్నం చేశారు. మనం మొండిగా ఉన్నాం కాబట్టి రాష్ట్రాన్ని సాధించుకున్నాం. కానీ ఎవడన్నా డీలాగా ఉంటే.. అయింతా గోల్ మాల్ చేసే పరిస్థితి ఉండే. ఇటువంటి పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కేసీఆర్ నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రూ. 200 పెన్షన్ ఇచ్చారు. మనం రూ. 2 వేల పెన్షన్ ఇస్తున్నాం. సంపద పెరగడంతో పెన్షన్లు పెంచుకుంటూ పోతున్నాం. భారతదేశ చరిత్రలోనే మానవ దృక్పథంతో గుర్తించి పెన్షన్ వేల రూపాయాలు చేసింది కేవలం తెలంగాణ ప్రభుత్వం మాత్రమే. కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఇక్కడొచ్చి డైలాగులు కొడుతున్నారు. ఇవాళ కూడా అనేక రాష్ట్రాల్లో 600, 700 పెన్షన్ ఇస్తున్నారు. కంటి వెలుగు ద్వారా 80 లక్షల మందికి ఉచితంగా కండ్లద్దాలు పంపిణీ చేశాం. కేసీఆర్ కిట్, అమ్మ ఒడి వాహనాల ద్వారా గర్భిణిలకు సేవలందిస్తున్నాం.

# రాష్ట్రంలో భూ తగాదాలకు పరిష్కారం

నూజివీడు,నవంబర్17 దశాబ్ధాలుగా భూములపై అనుభవదారులుగా ఉన్న రైతులకు హక్కులు కల్పిస్తున్నామని నూజివీడులో ఏపీ సీఎం జగన్ పేర్కొన్నారు. 27లక్షల 42 వేల ఎకరాలకు సంబంధించి16 లక్షల 21వేల మందికి హక్కులు కల్పించబోతున్నామని సీఎం జగన్ పేర్కొన్నారు. గతంలో చంద్రబాబు హయాంలో అసైన్డ్ భూములను అత్తగారి సొత్తులా భావించి స్వాధీనం చేసుకునేవారన్నారు. చుక్కల భూములను 22ఏ నిషేధిత జాబితాలో చంద్రబాబు చేర్చారని జగన్ పేర్కొన్నారు. పెత్తందార్లకు పేదలను పిలవడం నచ్చదన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత తొలిసారిగా భూ సర్వే చేస్తున్నామన్నారు. రెండు విడతల సర్వే పూర్తయ్యిందని.. మూడో విడత ప్రారంభించబోతున్నామన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేసిన భూములపై దళిత రైతుల రుణాలు మాఫీ చేస్తూ, సర్వ హక్కులు కల్పించబోతున్నామని అన్నారు. లంక భూములు సాగు చేసుకుంటున్న రైతులకు మూడు కేటగిరీలుగా పట్టాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని జగన్ వెల్లడించారు. రాష్ట్రంలో భూ తగాదాలకు పరిష్కారం చూపిస్తూ, రికార్డులు అప్ డేట్ చేస్తున్నామని సీఎం జగన్ తెలిపారు. ఏలూరు జిల్లా నూజివీడులో భూ యాజమాన్య హక్కుల పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 46,463.82 ఎకరాలను వ్యవసాయం కోసం కొత్తగా 42,307 మందికి డీకేటీ పట్టాలు పంపిణీ చేశారు. నిరుపేదలకు భూముల పంపిణీని ప్రారంభించడం సహా అసైన్డ్ భూములకు యావజమాన్య హక్కులు కల్పించడం, లంక భూములకు పట్టాలు సైతం అందజేశారు. చుక్కల భూములు, షరతుల గల పట్టా భూములు, సర్వీస్ ఈనాం భూములను 22 ఏ జావిబితా నుంచి తొలగించడం, భూ కొనుగోలు పథకం కింద ఇచ్చిన భూమువిలపై హక్కుల కల్పన, గిరిజనులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాల పంపిణీని సీఎం చేపట్టారు. శ్మశాన వాటికలు లేని దళిత వాడల కోసం రాష్ట్రంలో 1,563 గ్రామాల్లో 951 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించారు. సామాజిక న్యాయాన్ని ఓ విధానంలా అమలు చేస్తున్నామని సీఎం జగన్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో భూతగాదాలు పరిష్కారమ య్యేలా వేల మంది సర్వేయర్లతో వేగంగా సర్వే చేయిస్తున్నామని సీఎం జగన్ తెలిపారు. 'మొదటి దశలో 18 లక్షల ఎకరాల సర్వే పూర్తి చేశాం. రెండో దశలో 24.6 లక్షల ఎకరాల సర్వే పూర్తి చేశాం. మొత్తంగా 45 లక్షల ఎకరాల సరిహద్దు అంశాలు పరిష్కరించాం. 4 వేల గ్రామాల్లో రీసర్వే పూర్తైంది. ఆయా గ్రామాల్లో అక్కడి సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. గిరిజన రైతులకు పోడు భూములపై హక్కు కల్పించాం. లంక భూమి సాగు చేసుకుంటున్న రైతులకు హక్కు కల్పించాం. గ్రామ ఇనామ్ సర్వీస్ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించామని వివరించారు. టీడీపీ హయాంలో అన్ని వర్గాలను మోసం చేశారని సీఎం జగన్ ధ్వజమెత్తారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు అంతా దోపిడీయే జరిగందని మండిపడ్డారు. ఆయన ప్రజలకు మంచి చేసి ఎప్పుడూ సీఎం కాలేదని, తొలిసారి వెన్నుపోటు తో, రెండోసారి కార్గిల్ యుద్ధం పుణ్యాన, మూడోసారి రుణమాఫీతో అధికారంలోకి వచ్చారని గుర్తు చేశారు. సామాజిక వర్గాలపై చంద్రబాబు అభిప్రాయాన్ని ప్రజలంతా గుర్తుకు తెచ్చుకోవాలని అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చే ధైర్యం చంద్రబాబుకు లేదని ఎద్దేవా చేశారు. త్వరలో ఎన్నికలు రాబోతున్నాయని, ఈ సమయంలో తోడేళ్లంతా ఏకమవుతున్నాయని సీఎం జగన్ మండిపడ్డారు. దొంగల ముఠా అంతా ఏకమై, ప్రతి ఇంటికీ బెంజ్ కారు ఇస్తాం వంటి హామీలిస్తారని, వాటిని నమ్మి మోసపోవద్దని హితవు పలికారు. 2014లో ఇచ్చిన హామీలు ఏవీ నెరవేరలేదని, చంద్రబాబుకు మేనిఫెస్టోపై కమిట్మెంట్ లేదని దుయ్య బట్టారు. ఇళ్ల పట్టాల లబ్ధిదారుల్లో 80 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకే ఇచ్చామని జగన్ వివరించారు.

# మెతుకు గెలుపు ఎవరు ఆపలేరు...

## దమ్మున్న ఎమ్మెల్యే జనంకు తప్ప ఎవ్వరికి తలవంచరు

## బహుజనుల ఆశీర్వాదమే బి ఆర్ ఎస్ కు బలం

## వికారాబాద్ వైస్ ఎంపీపీ రాములు








వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 17( జనవాహిని న్యూస్): వికారాబాద్ బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ గెలుపును ఆపడం ఎవరి తరం కాదని వికారాబాద్ వైస్ ఎంపీపీ కొండి గారి రాములు అన్నారు ప్రతిరోజు ప్రజల మధ్య ఉంటూ వారికి సేవానందించిన ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ కు జనం పట్టం కడతారని అన్నారు ఎమ్మెల్యేగా గెలుపొందినప్పటి నుంచి ప్రజా ఆదరణ పొందుతూ సేవలు అందించిన ఎమ్మెల్యే పై స్వార్థ ప్రయోజనం కోసం కొందరు బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు మునుపెన్నడు విధంగా ప్రజల మధ్య ఉంటూ ప్రజల కోసం రాత్రింబగళ్లు పనిచేసిన ఏకైక ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అని అన్నారు సంక్షేమంలో బ్రోకర్లకు స్థానం కల్పించకుండా నేరుగా లబ్ధిదారులకే పథకాలు అందించిన కారణంగా ఎమ్మెల్యే బురద చల్లి ఎన్నికల్లో ఓడించడానికి కుట్ర చేస్తున్నారని అన్నారు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టి పథకాలపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉందని అన్నారు ఎంపీ రంజిత్ రెడ్డి వికారాబాద్ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతి ఇంటికి 5 లక్షల కేసీఆర్ బీమా పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు హాస్టల్ విద్యార్థులకు సన్న బియ్యం ఇచ్చినట్లు అన్నపూర్ణ పథకం ద్వారా అందరికీ సన్న బియ్యం ముఖ్య కార్యక్రమం వస్తుందని అన్నారు దీని ద్వారా 93 లక్షల మందికి లబ్ధి పొందే అవకాశం ఉందని అన్నారు ఆసరా పెన్షన్ వయోజనుల కోసం ఐదు వేల పైబడి దివ్యాంగులకు 6000 పెన్షన్ అందిస్తారని అన్నారు ప్రస్తుతం 2000 నుంచి 3000 లోపు పెన్షన్ అందుతుందని అన్నారు రైతుబంధు పథకం కింద ఎకరానికి 16000 పెంచాలని నిర్ణయించడం ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు అగ్రవర్ణాల్లో కూడా పేదలున్న కారణంగా వారి కోసం గురుకులాలను ఏర్పాటు చేయడం బహుజనుల అభివృద్ధికి నాంది అవుతుందని అన్నారు కెసిఆర్ ఆరోగ్య రక్ష పథకం కింద 15 లక్షల రూపాయలతో పేదలకు నాణ్యమైన వైద్యం అంది అవకాశం ఉందని అన్నారు సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా అర్హులైన మహిళలకు జీవన భృతి అందుతుందని అన్నారు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానం ద్వారా వంట గ్యాస్ ధర భారీగా పెరిగిందని దానిని 400 కుదించడం ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు మహిళ సమాఖ్య ద్వారా డ్వాక్రా మహిళలకు సొంత భవనాలు కట్టించి ఆలోచన హర్షనీయం అన్నారు డబుల్ బెడ్ రూమ్లు నిర్మాణం ఆలస్యం అయిన అందరికీ అదే విధంగా నాణ్యమైన ఇల్లు నిర్మించి అందించడం సొంతింటి కల నెరవేరుతుందని అన్నారు

# మంత్రిని కలిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్



పెద్దపల్లి:రామగిరి,బీ(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్) అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బాగంగా మంచిర్యాల జిల్లాలో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కేటీఆర్‌ను బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ కలిశారు. మంచిర్యాలో మంత్రి కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పుట్ట మధూకర్ పలు విషయాలపై చర్చించారు. మంథని నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం ఎలా సాగుతోందని అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడ్డదని అంతిమ విజయం మనదేనని భరోసా ఇచ్చారు.

# భారీగా బి.అర్.ఎస్ లో చేరికలు



పెద్దపల్లి:రామగిరి:(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్) రామగిరి మండలం రత్నాపూర్ పరిధి లక్ష్మి నగర్ ప్లాట్స్ లో శుక్రవారం పలువురు క్రైస్తవులు మంథని మున్సిపాలిటీ చైర్మన్ పుట్ట శైలజ అధ్వర్యంలో బి.అర్.ఎస్ పార్టీ లో చేరారు. పాస్టర్ సిమాన్ బాబు అధ్వర్యంలో ఏం.ఎల్.ఏ గా పుట్ట మధుకర్ ను గెలిపించాలని ప్రార్ధనలు జరిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మ్యాదరబోయిన శారద కుమార్, సర్పంచ్ లు పల్లె ప్రతిమ పీవీ రావు, అల్లం పద్మ తిరుపతి, ఎంపిటిసి దర్ముల రాజ సంపత్, టీ.బి.జి.కే.ఎస్ ఉపాధ్యక్షుడు గౌతం శంకరయ్య, బి.అర్.ఎస్ అధ్యక్షులు శంకెసి రవీందర్, బాద్రపు ప్రశాంత్ రావు, ఉప సర్పంచ్ లు దుబ్బాక సత్య రెడ్డి, దామేరా శ్రీనివాస్, వార్డ్ సభ్యులు కెక్కర్ల ఉష రాణి, వేగొలపు మల్లయ్య, సందావెన కుమార్, దాసరి మల్లేష్, కాల్వల కుమార్, ఎం.డి ముజీబ్ పాల్గొన్నారు.

# ప్రతి గడపలో సంక్షేమ పరవళ్ళు...ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి




నంద్యాల ప్రతినిధి. నవంబర్ 17. జనవాహిని న్యూస్. నంద్యాల మున్సిపాలిటీ పరిధిలో ని 33 వ వార్డు జ్ఞానాపురం నందు 177వ రోజు శుక్రవారం సాయంత్రం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం వార్డు కౌన్సిలర్ ఎద్దు మనోరంజని, వార్డు ఇంచార్జ్ ఎద్దు రవి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులతో ఆప్యాయంగా పలకరిస్తూ అక్కడ ఉన్న సమస్యలను తెలుసుకుంటూ వాటిని అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది. జగనన్న ప్రభుత్వంలో పేద కుటుంబాలకు ఆర్థిక భరోసాతో పాటు సంక్షేమ పథకాలు కూడా సంతృప్తిగా వస్తున్నాయని ప్రజలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం చేపట్టడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంక్షేమ ఫలాలు ప్రజలకు ఏ రీతిలో అందుతున్నాయి, ఎంత మంది తీసుకుంటున్నారు, పథకాలు ద్వారా ఎంత మంది లబ్ది పొందుతున్నారు, అన్న విషయాలపై ప్రజల ను అడిగి తెలుసుకోవడం జరిగింది అన్నారు. ప్రజల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ప్రజలకు ఉపయోగపడుతుందని అదేవిధంగా ప్రజలకు కావలసిన ధృవీకరణ పత్రాలు కోసం వివిధ రకాల కార్యాలయాలు చుట్టూ తిరగకుండా తమ తమ పరిధిలో ఉన్న సచివాలయాలలోనే ధ్రువీకరణ పత్రాలు పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ప్రజలకు ఏ సమస్యలు వచ్చిన తమ దృష్టికి తీసుకువస్తే వెనువెంటనే పరిష్కరించేందుకు మీకు నేను కృషి చేస్తానని ప్రజలకు ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ కలాం భాష, సచివాలయ కన్వీనర్ దాల్మిల్ అమీర్, వైసిపి నాయకులు దేవ నగర్ బాషా, భాస్కర్ రెడ్డి అనిల్ అమృత రాజ్, రామచంద్రుడు ,కారు రవికుమార్, వార్డు వైసిపి నాయకులు ఎద్దుల ప్రవీణ్, ప్రసన్న జీవన్, సంజీవ, పాల్, మరియు సచివాల సిబ్బంది వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.

# నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గా అభిరుచి మదు నియామకం

## - అధిష్టానం ఆదేశిస్తే పోటీకి సిద్ధం



నంద్యాల ప్రతినిధి. నవంబర్ 17. జనవాహిని న్యూస్. నంద్యాలలో రాజకీయాలు వేడిపుట్టిస్తున్నాయి వచ్చే ఏడాది ఎన్నికలు ఉన్న అధికార, ప్రతిపక్ష పార్టీలతో పాటు కేంద్ర పార్టీల నుంచి నేతలు నంద్యాల ఎన్నికల్లో పోటీచేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. దేశంలో రాజకీయంగా నంద్యాలకు ప్రత్యేక స్థానం ఉంది. నంద్యాల నుంచి రాష్ట్రపతి, ప్రధానమంత్రి, మినిస్టర్లు, స్పీకర్, ఎంపి, ఎమ్మెల్యే లు గా ఎందరో నాయకులు రాజకీయ పదవులు పొందారు. నంద్యాలలో ఏ పార్టీ నుంచి పోటీచేసిన దేశవ్యాప్తంగా గుర్తింపు వస్తుంది. రాజకీయ సంచానాలకు పెట్టింది నంద్యాల. నంద్యాలలో రోజు,రోజుకు రాజకీయాలు హీట్ పుట్టిస్తున్నాయి. నంద్యాల రాజకీయాల్లో మరో సంచలనానికి నాంది పలికింది నంద్యాల అసెంబ్లీ బరిలోకి అందరికీ సుపరిచితుడైన అభిరుచి మదు (మధుసూధన్ రావు) రంగప్రవేశం హాట్ టాపిక్ గా మారిపోయింది. నంద్యాల ప్రజలు ఎవరూ ఊహించని విధంగా బరిలోకి వస్తుండడంతో రాజకీయ చర్చ మొదలైంది. ఇటీవల కాలంలో బిజెపి స్టేట్ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి అధిష్టానం ఆదేశాల మేరకు అసెంబ్లీ కన్వీనర్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే బిజెపి నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ గా అభిరుచి మధును అధిష్టానం నిర్ణయించింది. పార్టీ ఆదేశాల మేరకు అన్ని ప్రాంతాల్లో నియమించిన కన్వీనర్లు పార్టీ బలోపేతానికి కృషిచేయాలని ఆదేశించారు. బిజెపి కేంద్ర నాయకులు నడ్డా, తదితర నాయకుల ఆశీస్సులు మెండుగా అభిరుచి మధుకు వున్నాయి. ఈ నేపథ్యంలోనే నంద్యాల అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచేందుకు సిద్ధమయ్యారు. భవిషత్ ప్రణాళికను సిద్ధం చేసుకొని త్వరలో నంద్యాల నియోజకవర్గం లోని స్నేహితులు, బందువులు, శ్రేయోభిలాషులు, పార్టీ పెద్దలు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసేందుకు సిద్ధం అయ్యారు.

# కోటి పది లక్షల వ్యయంతో ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయం ప్రారంభించిన...జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ



నంద్యాల ప్రతినిధి. నవంబర్ 17. జనవాహిని న్యూస్. నంద్యాల పట్టణం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఆవరణంలో నూతనంగా ఒక కోటి పది లక్షల వ్యయంతో నిర్మించిన ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయాన్ని నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యాలయం కార్పొరేట్ స్థాయిలో అత్యాధునిక సదుపాయాలతో ఏర్పాటు చేయడం జరిగిందని, నంద్యాల మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలకు సంబంధించిన నీటి సమస్య ఈ కార్యాలయ నిర్వహణ ద్వారా పరిష్కారం అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నంద్యాల మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలకు సంబంధించిన ప్రజల తాగునీటి అవసరాల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన నూతన కార్యాలయం ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. గతంలో ఈ ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయం శిథిలావస్థకు చేరిన పరిస్థితిని గమనించి, కార్యాలయాన్ని ఒక కోటి పది లక్షల రూపాయల వ్యయంతో రూపొందించడం జరిగిందన్నారు. నంద్యాల మండల పరిధిలోని గ్రామాలకు అత్యంత ప్రధాన అవసరాలు తీర్చే ఈ కార్యాలయం ప్రజలకు, సంబంధిత అధికారులకు అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్, మార్క్ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ మహేశ్వర్ రెడ్డి, నంద్యాల మండలం ఎంపీపీ శెట్టి ప్రభాకర్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాంశావళి, కౌన్సిలర్స్ కలాం భాష, వైసిపి నాయకులు అనిల్ అమృతరాజ్ సోమశేఖర్ రెడ్డి, పార్ధుడు, నాగరాజు, అప్పన్న గౌడ్, రాజా జలీల్, మరియు అధికారులు పాల్గొన్నారు.

# ఉచిత విద్య, ఉచిత వైద్యం, రైతు సంక్షేమం బీజేపీ లక్ష్యం

## - గెలిపిస్తే 24 గంటలు అందుబాటులో ఉంటా

## - బీజేపీ కామారెడ్డి అభ్యర్థి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి



కామారెడ్డి నవంబర్ 17 (జనవాహిణి)
బిబిపేట మండల కేంద్రంలో బీజేపీ కామారెడ్డి అభ్యర్థి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. బిబీపేట మండల కేంద్రనికి చెందిన 32 మంది కాషాయ కండువా కప్పుకొని బీజేపీలో చేరడం జరిగింది.

ఈ సందర్భంగా బీజేపీ కామారెడ్డి అభ్యర్థి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గంలోని ప్రజలకు ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించడమే కాకుండా రైతు సంక్షేమం కోసం రైతు సేవా కేంద్రాలు, కళ్ళాల ఏర్పాటు వంటి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. నేను ఉండేది కామారెడ్డిలోనే అని, గెలిపిస్తే 24 గంటలు అందుబాటులో ఉంటానని అన్నారు. ప్రజలు అధికార పార్టీ, కాంగ్రెస్ పార్టీ వాళ్ళ మాయ మాటలు విని మోసపోవద్దు అని విజ్ఞప్తి చేశారు.

# కొత్తూరు సుబ్బరాయునికి మోటర్ పంపు విరాళం..!

## - ఆలయ ఈవో యం.రామకృష్ణ



ఎస్.కొత్తూరు. నవంబర్ 17. జనవాహిని న్యూస్. ప్రముఖ శైవ క్షేత్రం, పాణ్యం మండలం, ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు భక్తుల త్రాగునీటి సౌకర్యార్థం మోటార్ పంపును భక్తులు శుక్రవారం విరాళంగా సమర్పించినట్లు ఈవో రామకృష్ణ తెలిపారు.

బేతంచెర్ల పట్టణముకు చెందిన కామిరెడ్డి సుబ్బారెడ్డి మనవరాలు కామిరెడ్డి సుష్మ, కీశే%××% చదువుల సుధాకర రెడ్డి జ్ఞాపకార్థం మనవడు నాగరుద్రాన్స్ రెడ్డి గారు, శ్రీ స్వామివారు వారి ఇంటి ఇలవేల్పు కావడంతో టుహెచ్ పి సింగల్ ఫేస్, 20 స్టేజ్ గల సిఆర్ఐ పంపును, పైపులు విరాళంగా అధికార సిబ్బంది అర్చకులకు అందజేశారని వారికి ఆలయ మర్యాదలతో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదము అందజేశారు. ఈ కార్యక్రమంలో నారాయణస్వామి, నాగేశ్వరరావు, సురేష్ శర్మ, దాదాల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బషీరాబాద్ మండలంలో బిఆర్ఎస్ శ్రేణుల ప్రచారం



జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి నవంబర్ 17
బషీరాబాద్ లోని ఇంద్రనగర్ కాలనీ లో శుక్రవారం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కి మద్దతుగా యువకులు ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా రోహిత్ రెడ్డి ని గెలిపించాలని ఓటర్లను కోరారు. ఇందులో బిఆర్ఎస్ కార్యకర్తలు కార్తీక్, సుదర్శన్, నగేష్, శ్రీనివాస్ తదతరులున్నారు

# ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలి

- పోలింగ్ ప్రాంతాలలో అవాంచనీయ సంఘటనలు జరిగినచో తక్షణమే పరిస్థితిని అదుపులోకి తెచ్చేలా బృందాలు

- సి-విజిల్ ఆప్, 1950 ద్వారా అందిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

- భారత ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రత్యేక సాధారణ పరిశీలకులు అజయ్ వి నాయక్



కామారెడ్డి , నవంబర్ 17 (జనవాహిణి) కామారెడ్డి జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయవలసిందిగా భారత ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రత్యేక సాధారణ పరిశీలకులు అజయ్ వి నాయక్ జిల్లా యంత్రాంగానికి సూచించారు. శుక్రవారం మినీ సమావేశ మందిరములో భారత ఎన్నికల కమిషన్ ప్రత్యేక పోలీస్ పరిశీలకులు దీపక్ మిశ్రాతో కలిసి ఎన్నికల ప్రక్రియ ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్, ఎస్పీ సింధు శర్మ, జిల్లాకు నియమించిన సాధారణ పరిశీలకులు చీఫాన్గ అర్తుర్ వర్చ్యూయో , జగదీష్, పోలీస్ పరిశీలకులు అబ్దుల్ ఖయ్యుమ్ లతో సమీక్షించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర పరిశీలకులు మాట్లాడుతూ పోలింగ్ ప్రాంతాలలో అవాంచనీయ సంఘటనలు జరిగినచో వెంటనే స్పందించి తక్షణమే ఆ ప్రాంతానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తెచ్చేలా బృందాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు పోలీస్ బలగాలను మోహరించాలని సూచించారు. ఓటర్లు తమ వోట్ హక్కును నిర్భయంగా, స్వేచ్ఛగా వినియోగించుకునేలా తగిన వాతావరణాన్ని కల్పించాలని జిల్లా యంత్రాంగానికి సూచించారు. ఈ సందర్భంగా జిల్లాలోని కామారెడ్డి, జుక్కల్, ఎల్లారెడ్డి, బాన్సువాడ నియోజకవర్గంలోని మూడు మండలాలలో ఎన్నికల ఏర్పాట్లను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ వివరించారు.జిల్లాలోని మూడు నియోజక వర్గాలలో 67 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారని, కాగా జుక్కల్లో 2 బాలట్ యూనిట్లు, కామారెడ్డిలో 3 యూనిట్ల అవసరముంటుందన్నారు. జిల్లాలో 239 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి తగిన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని, 396 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. . ఈవీఎంల మొదటి ర్యాండమైజాషన్ తో పాటు , ప్రిసైడింగ్ అధికారులకు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు రెండో విడతగా ఈ నెల 21,22 న శిక్షణ ఇవ్వనున్నామన్నారు. .వయోవృద్దులు, దివ్యంగుల నుంచి బ్యాలట్ ద్వారా ఓటింగ్ కు , ఓటర్ స్లిప్పుల పంపిణీకి చర్యలు తీసుకుంటామన్నారు. ఆయా నియోజక వర్గాలలో పంపిణి కేంద్రాలు, మూడు నియోజక వర్గాల లెక్కింపు ప్రక్రియను జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. కంట్రోల్ రూంలో సి-విజిల్ ఆప్, 1950 ద్వారా అందిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో వస్తున్న రాజకీయ ప్రకటనలు, చెల్లింపు వార్తలను నిశితంగా పరిశీలిస్తున్నామన్నారు. జిల్లాలో ఈ నెల 24 న మిషన్ల కమీషనింగ్ చేస్తున్నామన్నారు. గత ఎన్నికలలో రాష్ట్ర సరాసరి పోలింగ్ 73 శాతం కాగా జిల్లా పోలింగ్ 83 శాతం గ నమోడిందని తెలుపగా సంతృప్తి వ్యక్తం చేశారు.

కాగా జిల్లాలో ఇప్పటివరకు 4.కోట్ల 31 లక్షల నగదు, మద్యం , మత్తుపదార్థాలు తదితర వాటిని స్వాధీనపరచుకొని కేసులు నమోదు చేశామని ఎస్పీ సింధు శర్మ పరిశీలకులకు వివరించారు. . కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దులతోపాటు జిల్లా సరిహద్దుల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రముతో పాటు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేస్తూ, ఎక్కడ సమస్య ఉత్పన్నమైన తక్షణమే చేరుకొనుటకు మొబైల్ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ అనంతరం క్లోస్డ్ కంటైనర్లు ద్వారా గట్టి భద్రతా మధ్య ఈవీఎం లను తరలించేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

## బషీరాబాద్ మండలంలో కాంగ్రెస్ శ్రేణుల ప్రచారం



జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి నవంబర్ 17 బషీరాబాద్ లోని ఇంద్రనగర్ కాలనీ లో శుక్రవారం కాంగ్రెస్ అభ్యర్థి మనోహర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాని ఇంటి ఇంటికి తిరుగుతూ ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు రాము నాయక్, రానోజి, యాధు, అజీజ్, శంకర్, సాబయ్య, నగేష్, స్వామి, శ్రీకాంత్, చింటు బందెప్ప తదతరులున్నారు

## కారు గుర్తుకే ఓటు వేద్దాం



జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి నవంబర్ 17 బషీరాబాద్ మండలంలోని మైల్వార్,మైల్వార్ తండా, కంసాన్ పల్లీ బి,కంసాన్ పల్లీ బి, తండాలలో ప్రచారం జోరుగా కొనసాగుతోంది కారు గుర్తుకు ఓటు వేసి రోహితన్నను గెలిపించాలని అప్పుడే అభివృద్ధి సాధ్యమని అన్నారు.ప్రచారంలో ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఇట్టి ప్రచారంలో బషీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఇందర్చెడ్ నర్సిరెడ్డి (రాజు పటేల్),పిఎసిఎస్ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి, క్లస్టర్ ఇంఛార్జి సుధాకర్ రెడ్డి, సికిందర్ ఖాన్, సిద్దు, హన్మంతు రెడ్డి, చంద్ర శేఖర్, సత్తార్, జబ్బార్, నరేందర్ రెడ్డి, వెంకటయ్య, మహేందర్ రెడ్డి, మల్లేష్, తుల్జరాం, బలరాం, ఉమేష్, వినోద్, భరత్, రాజు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.....

## జీవన్గి గ్రామంలో ఇంటింటి ప్రచారంలో బిఆర్ఎస్ కార్యకర్తలు



జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి నవంబర్ 17 బషీరాబాద్ మండల జీవన్గి గ్రామంలో శుక్రవారం నాడు బిఆర్ఎస్ కార్యకర్తలు ఇంటింటి ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి కి మళ్ళీ ఓటు వేసి గెలిపించలని కోరారు. అలాగే మళ్ళీ బిఆర్ఎస్ పార్టే మళ్ళీ మూడోసారి విజయం సాధిస్తాదాని అన్నారు గ్రామాల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తాడని మనమంతా కలిసి మళ్ళీ ఎమ్మెల్యేగా రోహిత్ రెడ్డి నే గెలిపించాలని అన్నారు ఇట్టి ప్రచారంను 2వ బూతు నుండి ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో వై. అంజీలప్ప, ఆర్. అంజీలప్ప, పి. భీమప్ప ,కే.నర్సింలు, కే.మధు,వెంకటప్ప, ఆర్. దేవేంద్రప్ప,పి.నర్సింలు, ఆర్. రవి కుమార్, ఏ.నర్సింలు, ఈ.మధు టీ. రాజు, ఆర్. కమలాకర్, పి.రాజు, ఆర్. బుజ్జప్ప, మొగులప్ప, పాల్గోన్నారు.

# వికారాబాద్ అభివృద్ధి కెసిఆర్ తోనే సాధ్యం

- మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తా
-ఇంటోడిని సేవ చేస్తా- పోరుగోడి పోరు ఎంత కాలం భరిద్దాం..
-వికారాబాద్ బి ఆర్ ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే మెతుకు ఆనంద్







వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 17( జనవాహిని న్యూస్): నేను పక్కా లోకల్.. పొరుగోడు ఓటరుగా చేరి మనపై పెత్తనం చెలాయిస్తున్నాడు. ఎన్నికల ముందు ఓట్లు వేయించుకొని ఎన్నికల అనంతరం పట్నంలో మకాం వేస్తాడు. అలాంటివారు ఎన్నికల్లో గెలిస్తే వికారాబాద్ అభివృద్ధి ఎట్లా జరుగుతది. వికారాబాద్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే బి ఆర్ ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శుక్రవారం పట్లూర్ తాండ ఘనాపూర్ రామాపూర్ జంషదాపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో పుట్టి తెలంగాణ రాష్ట్రంలోని మర్పల్లిలో ఓటరు నమోదు చేసుకొని ఎన్నికల పోటీ చేసి గెలుపొందాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు ఇప్పటికే నాన్ లోకల్ అభ్యర్థిగా ఉన్న వ్యక్తిని గెలిపించి వికారాబాద్ అన్ని రంగాల్లో నష్టపోయిందని మరోసారి అవకాశం ఇస్తే నియోజకవర్గం మొత్తం కుంటుపడుతుందని అన్నారు తాను వికారాబాద్ నియోజకవర్గ కేరెల్లి గ్రామానికి చెందిన పక్కా లోకల్ వ్యక్తిని వికారాబాద్ లో నివాసం ఉంటూ ప్రజలకు ఎల్లవేళ అందుబాటులో ఉంటున్నానని తనను గెలిపిస్తే ప్రజలకు సేవ చేస్తానని అన్నారు ఇప్పటికే ఒకసారి ప్రజలు తనను గెలిపించాలని కొంత మేరకు అభివృద్ధి చేశానని కరోనా కారణంగా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయలేకపోయానని మరోసారి అవకాశం ఇస్తే అన్ని రంగాల్లో వికారాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు 11 సార్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని వికారాబాద్ నుంచి మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ ఎమ్మెల్యేగా మంత్రిగా కొనసాగిన ఏ మేరకు అభివృద్ధి చేశారో ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బహుజనుల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను చేపట్టి అన్ని రంగాల వారికి అందే విధంగా కృషి చేశారని అన్నారు వికారాబాద్ నియోజకవర్గానికి వస్తే సుమారు 239 కోట్లు విద్య రంగానికి మంజూరు చేశారని అన్నారు 235 కోట్లతో మెడికల్ కళాశాల నిర్మాణం ప్రభుత్వ జూనియర్ కాలేజ్ అదనపు గదుల నిర్మాణం కోసం రెండు కోట్ల 30 లక్షలు లైబ్రరీ భవన నిర్మాణం కోసం కోటి 70 లక్షలు మంజూరు చేసి పూర్తి చేసామని అన్నారు అలాగే వైద్యం కోసం 76 కోట్ల 45 లక్షలు మంజూరు జరిగిందని అందులో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం కోసం 30 కోట్లు క్రిటికల్ కేర్ విభాగం కోసం 28 కోట్ల 34 లక్షలు ఆయుష్ ఆసుపత్రి కోసం 15 కోట్లు సెంట్రల్ డ్రగ్ స్టోర్ కోసం మూడు కోట్ల ఆరు లక్షలు మంజూరు జరిగిందని పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు అలాగే గ్రామీణ ప్రాంతాల మౌలిక సదుపాయాల కోసం 337 కోట్ల 23 లక్షల రూపాయలు మంజూరు జరిగిందని అన్నారు మిషన్ భగీరథ కోసం 100 కోట్లు మున్సిపాలిటీల్లో జంక్షన్ల సుందరీకరణ కోసం 60 కోట్లు నూతన కలెక్టరేట్ భవన నిర్మాణం కోసం 61 కోట్లు పట్టణ ప్రగతి కోసం 19 కోట్ల 96 లక్షలు ప్రధాన రోడ్ల పునర్నిర్మాణం కోసం 11 కోట్లు మౌలిక వసతుల కోసం 68 కోట్ల 34 లక్షలు శివరెడ్డిపేట చెరువు అభివృద్ధి కోసం ఐదు కోట్లు డంపింగ్ యార్డ్ కోసం మూడు కోట్లు పిఎసిఎస్ గోడౌన్ల నిర్మాణం కోసం రెండు కోట్లు గిరిజన భవన్ కోసం కోటి పది లక్షలు నైట్ షెల్టర్ ల కోసం 43 లక్షలు అమరుల స్తూపం కోసం 25 లక్షలు జిల్లా పరిషత్ భవన నిర్మాణం కోసం ఐదు కోట్ల 15 లక్షలు మంజూరు జరిగిందని నిర్మాణం జరుగుతుందని అన్నారు ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో రెండు నెలల్లో అభివృద్ధి చేశామని అన్నారు కరోనా కారణంగా మిగతా రెండు సంవత్సరాలు అభివృద్ధి చేయలేకపోయామని వివరించారు వికారాబాద్ అభివృద్ధి కోసం మాస్టర్ ప్రణాళిక సిద్ధం చేశామని వరుస క్రమంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు వికారాబాద్ అభివృద్ధి కేసీఆర్ తో సాధ్యమేనని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సాధ్యం కాదని అన్నారు తాను పక్కా లోకల్ అని తన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడానికి అనేకసార్లు అసెంబ్లీలో మాట్లాడి వికారాబాద్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలియజేశారు

మరోసారి అవకాశం ఇస్తే మిగిలిపోయిన సమస్యలను పరిష్కరించి అభివృద్ధి చేస్తానని అన్నారు గతంలో గెలుపొందిన పాలకులు వికారాబాద్ అభివృద్ధి గురించి ఏనాడు అసెంబ్లీలో మాట్లాడిన దాఖలాలు లేవని అన్నారు వారు గెలుపొందిన తర్వాత పట్నంలో కాలం గడపడంతోనే సరిపోతుందని అన్నారు వికారాబాద్ ప్రాంతానికి చెందిన వ్యక్తులు కానందున ఇక్కడి సమస్యలను

## పేదల , కార్మికుల పక్షాన పోరాడే వ్యక్తిని గెలిపించుకుందాం



కామారెడ్డి నవంబర్ 17 (జనవాహిణి)

రెక్కల కష్టం చేసే కార్మికుల పక్షాన నిరంతరం ఉండి పోరాడే వ్యక్తిని గెలిపించుకుందామని బిఎల్ఎఫ్ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ప్రజలను కోరారు. మాచారెడ్డి మండలం పరిధి పేట గ్రామంలో బిఎల్ఎఫ్,కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి, జీవిత భాగస్వామి సిరిగాద సబిత ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కత్తెర గుర్తుకు ఓటు వేసి సిరిగాధ సిద్ధిరాములను గెలిపించాలన్నారు. బీడీ కార్మికుల పక్షాన కాకుండా పేదల పక్షాన సైతం పోరాడుతూ ఎంతోమంది భూములను అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు కబ్జా చేస్తే వారి చర నుండి విడిపించి పేదలకు ఇప్పించిన వ్యక్తిగా ప్రత్యేక గుర్తింపు ఉందని అలాంటి వ్యక్తిని మనం కామారెడ్డి ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలన్నారు. ఈ రోజు పరిధి పేట్ ల్లో జరిగిన ఎన్నికల ప్రచారంలో, బిఎల్ఎఫ్, బిఎల్ పి,కామారెడ్డి జిల్లా నాయకులు, గంగామణీ, జగదీష్, కర్రెవార్ నాగెష్,మల,స్తెనాజ్, లక్ష్మి, రాధ,శాంతమ్మ, బిఎల్ఎఫ్, నాయకులు, నందు,శ్యామల, తదితరులు ఉన్నారు

# బీఆర్ఎస్ పార్టీ నే గెలిపిస్తాం

## శేరిలింగంపల్లి లో భారీ మెజారిటీతో గులాబి జెండా ఎగురవేస్తాం

అభ్యుదయం.మియాపూర్. నవంబరు 18. మియాపూర్ డివిజన్ పరిదిలోని , ప్రగతి ఎనక్లేవ్ , నీలిమ గ్రీన్స్ , రాధ మాధవ్ అపార్ట్మెంట్స్ డివిజన్ లలో బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ గెలుపు కొరకు మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు,కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ ని ఈ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని స్థానిక ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలనుంచి మంచి స్పందన ఉందని, మల్లీ గాంధీ కే మా మద్దతు అంటూ ప్రజలు చెబుతున్నారన్నారని, గత తొమ్మిదిన్నరేళ్లుగా శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ నిరంతరం సేవచేసిన నాయకుడు, మన కష్టసుఖాల్లో పాలుపంచుకుని





అనునిత్యం మనకు అండగా నిలిచిన నేత గాంధీ ని మల్లీ ఆశీర్వదించాలని కార్పొరేటర్ శ్రీకాంత్ కోరారు,శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అరెకపూడి గాంధీని అఖండ మెజారిటీతో



గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్ కి కానుకగా ఇద్దామన్నారు, ముఖ్యంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధినిచూసి ఇతర పార్టీలకు చెందినవారు పెద్ద సంఖ్యలో పార్టీలో చేరడం జరుగుతుందని, పార్టీలో చేరిన వారంతా పార్టీకోసం కష్టపడి పనిచేయాలని, మీకు తాను అన్ని విధాలుగా అండగా ఉంటామని కార్పొరేటర్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు,శ్రేయభిలాషులు ,అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిజెపి నుంచి బి ఆర్ ఎస్ లోకి

## గెలుపు బాధ్యత మీది.. అభివృద్ధి బాధ్యత మాది .

### ఎంపీ రంజిత్ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 17 (జనవాహిని న్యూస్):వికారాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గెలుపు బాధ్యత మీది.. వికారాబాద్ ని మరింత అభివృద్ధి చేసే బాధ్యత మాది.. చేవెళ్ల ఎంపీ రంజిత రెడ్డి అన్నారు వికారాబాద్ మండల వైస్ ఎంపీపీ కొండి రాములు,ఆధ్వర్యంలో ... వికారాబాద్ మండల్ మదన్ పల్లి గ్రామ బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా ఎంపీ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ వికారాబాద్ నియోజకవర్గం నుంచి బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ పోటీ చేస్తున్నారని ఆయనను గెలిపించే బాధ్యత గ్రామస్తులు తీసుకోవాలని కోరారు వికారాబాద్ నియోజకవర్గం గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యత తాము తీసుకుంటామని అన్నారు

# కాంగ్రెస్ లో చేరిన పిల్లగుండ్ల బీఆర్ఎస్ నాయకులు



వికారాబాద్ జిల్లా ప్రతిని ధి నవంబర్ 17 (జన వాహిని న్యూస్):మర్పల్లి మండల పరిధిలోని పిల్లగుండ్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన 50 మంది నాయకులు శుక్రవారం సుభాష్ యాదవ్, కొండల్ రెడ్డి ల ఆధ్వర్యంలో మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకుని కాంగ్రెస్ పార్టీలో చేరారు.. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు గొల్ల విట్ఠల్, ఎర్ర రాజు, గొల్ల రాజు, లక్ష్మీ నారాయణ, లక్సీమాన్ చారి, మల్లయ్య, అజం అలీ, గౌసోద్దీన్, అక్తర్, బెంగరి నర్సింలు, గౌండ్ల ఆంజనేయులుతో పాటు 50 మంది నాయకులు ఉన్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క కారుకర్త సైనికుడిలా పనిచేసి కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తు కు ఓటు వేసి భారీ మెజారిటీతో ఎమ్మెల్యే గా మాజీ మంత్రి ప్రసాద్ కుమార్ ను గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

# దూకుడు పెంచిన బిజెపి బలపరిచిన జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్.





అభ్యుదయం - కూకట్ పల్లి (నవంబర్ 17):-

ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సాయంత్రం భారీ ర్యాలీతో పాదయాత్రను ప్రారంభించిన బిజెపి బలపరిచిన జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్, జనసేన ప్రచార కార్యదర్శి, మరియు బుల్లితెర నటులు ములుకుంట్ల సాగర్.కూకట్పల్లి నియోజకవర్గం,కె.పి హెచ్. బి.కాలనీ, రోడ్డు నెంబర్ -1,గాంధీ విగ్రహం దగ్గర నుండి ప్రారంభమైన ర్యాలీ ముందుగా గాంధీ విగ్రహముకు పూల మాల వేసి ఆయనకు నివాళులు అర్పించి, పాదయాత్రను ప్రారంభించారు. గెలుపే లక్ష్యంగా దూసుకుపోతున్న ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

కే పి హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని ధనలక్ష్మి టిఫిన్ సెంటర్, రోడ్ నెంబర్ 2, ఆంజనేయస్వామి టెంపుల్, మధుసూదన హాస్పిటల్, ఆర్.ఆర్ చికెన్ సెంటర్, రేమిడి హాస్పిటల్, టెంపుల్ బస్ స్టాప్ వరకు కార్యకర్తల నినాదాలతో పాదయాత్ర కొనసాగింది. ఆనంతరం ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ సోదరుడుమనందరి ఇష్టమైన నటులు సాగర్ కూకట్పల్లి నియోజకవర్గ ప్రజలకు మద్దతుగా రావడం ఆనందం కలిగించేవిషయం అని అన్నారు. బిజెపి,జనసేన పట్ల ప్రజలకున్న అభిమానం చూస్తుంటే ఖచ్చితంగా కూకట్పల్లి నియోజకవర్గం లో గాజు గ్లాస్ గెలవడం ఖాయం అని అన్నారు.

బిజెపి నాయకులు,జనసేన నాయకులు కలిసి పని చేద్దాం అవినీతిని పారద్రోలుదాం. బిజెపి, జనసేన కలయిక తెలంగాణ రాష్ట్రంలో ఒక శక్తి లా ఎదుగుంతుంది. కూకట్పల్లి నియోజకవర్గం లో చాలా సమస్యలు ఉన్నాయని, అవి పరిష్కరించాలంటే అవినీతి లేని నాయకుడు గెలవాలి. తమ అమూల్యమైన ఓటును గాజు గ్లాసు గుర్తుపై వేసి ఈసారి తనను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు,జనసేన గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాధా రాం రాజలింగం, బిజెపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము మాజీ అధ్యక్షులు సోమువీర్రాజు, శ్రీకర్ రావు, షాజహాన్, గంధం రాజు, ప్రితం రెడ్డి, కొల్లా శంకర్, రాజేష్,ప్రసాద్, బిజెపి నాయకులు, జనసేన నాయకులు, మహిళా నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నా జోలికి వస్తే... బట్టలూడదీస్తా...!

### మంచోడిపై అసత్య ప్రచారం చేస్తే ఖబర్దార్

### మిత్రుడు చేసే పని ఇదేనా...

### కేటీఆర్ పై మాజీ మంత్రి ప్రసాద్ కుమార్ ఫైర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 17 (జనవాహిని న్యూస్): నేను చాలా మంచోడిని.. కేటీఆర్ మంచి మిత్రుడు. పని కోసం సహాయం పొంది నోడు. నేను ఎలాంటి వాడినో ఆయనకు బాగా తెలుసు. ఎన్నికల్లో నా గురించి అసత్య ప్రచారం చేస్తే బట్టలూడదీస్తానని మాజీ మంత్రి గడ్డ ప్రసాద్ కుమార్ మంత్రి కేటీఆర్ పై ఫైర్ అయ్యారు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ధరూరు మండలం కేరెల్లి గ్రామంలో జరిగిన ప్రచార సభలో ఆయన పై విధంగా వ్యాఖ్యానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తాను మంత్రిగా పనిచేశానని అప్పుడు కేటీఆర్ మంచి మిత్రుడు అని తన సహాయం కోరి అనేక పనులు చేయించుకున్నారని అన్నారు ఇప్పుడు ఎన్నికల ప్రచారంలో భాగంగా తనపై అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ 100 కోట్ల ఆఫర్ ఇచ్చారని పార్టీ వదిలి టిఆర్ఎస్ పార్టీలోకి రావాలని అప్పట్లో ఆహ్వానించారని అన్నారు కాంగ్రెస్ పార్టీ తనను నాయకుని చేసి మంత్రి పదవి ఇచ్చిందని అలాంటి పార్టీ వదిలే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు తాను పార్టీ మారుతానని కేటీఆర్ ప్రచారం చేయడం మూర?త్వానికి నిదర్శనమని అన్నారు తనతో మంత్రిగా కేటీఆర్ కు స్నేహపూర్వక బంధం ఉందని తన గురించి బాగా తెలుసునని అలాంటి వ్యక్తి తప్పుడు ప్రచారం చేయడం ఆయన విజ్ఞతకు వదిలేస్తున్నానని అన్నారు కేటీఆర్ మంత్రి పదవి చేపట్టిన తర్వాత విదేశాలకు వెళ్లి వచ్చి ఏ రకమైన పనులు తన దగ్గర పూర్తి సమాచారం ఉందని అది బట్ట బయలు చేస్తానని ఆయన హెచ్చరించారు తాను ఎవరి జోలికి పోదలుచుకోలేదని తన జోలికి వస్తే వదిలిపెట్టి ప్రసక్తే లేదని కేటీఆర్ కెసిఆర్ బట్టలూడదీసే సమాచారాన్ని బయటపెడతానని హెచ్చరించారు వికారాబాద్ అభివృద్ధిని పట్టించుకోలేని మెతుకు ఆనంద్ గెలుపు కోసం కృషి చేయడంలో తప్పు లేదని ఒకరిని గెలిపించడానికి మరొకరిపై బురద చల్లడం కేటీఆర్ కు తగదని ఆయన మండిపడ్డారు ఇప్పటికైనా తనపై అసత్య ప్రచారం మానుకోవాలని కోరారు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగానే గ్రామాలు అభివృద్ధి చెందాయని వాటి నిర్వహణ బాధ్యత చేతకాని ప్రభుత్వం నడుస్తుందని అన్నారు కాంగ్రెస్ పాలనలో ఏమి అభివృద్ధి జరిగిందని మంత్రి కేటీఆర్ ప్రశ్నిస్తున్నారని చెప్పుకుంటా పోతే రోజులు సరిపోవని అన్నారు తాము అధికారంలోకి వస్తే 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని అన్నారు పేదలను అభివృద్ధి చేయడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు రెండుసార్లు తనను ఓడించారని ఈసారి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు ప్రభుత్వ మిగులు భూములకు యాజమాన్య హక్కులను కల్పిస్తామని హామీ ఇచ్చారు

# ఎన్నికల విధుల నిర్వహణ కోసం పిఓలకు ఏపీవోలకు రెండో విడత శిక్షణ

### వికారాబాద్ రిటర్నింగ్ అధికారి రాహుల్ శర్మ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 17 (జనవాహిని న్యూస్): ఎన్నికల విధుల నిర్వహణకు కేటాయించిన పిఓలు, ఏపీఓలకు ఈనెల మూడు రోజుల పాటు మాస్టర్ ట్రైనర్లతో రెండవ విడత శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని వికారాబాద్ రిటర్నింగ్ అధికారి రాహుల్ శర్మ అన్నారు.శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ట్రైనింగ్ నోడల్ అధికారి, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి, మాస్టర్ ట్రైనర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 21, 22, 23 తేదీలలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) లో వికారాబాద్ నియోజకవర్గ ఎన్నికల పోలింగ్ సిబ్బంది పిఓలు, ఏపీఓ లకు రెండవ విడత శిక్షణ తరగతులు నిర్వహించాలని, అలాగే ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఇక్కడే పోస్టల్ బ్యాలెట్ వినియోగం కొరకు సదుపాయం కల్పించాలని సూచించారు. శిక్షణ తరగతులు నిర్వహించేందుకు ఐదు గదులను, పోస్టల్ బ్యాలెట్ వినియోగం కొరకు ఐదు గదులను కేటాయించాలని సూచించారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి శిక్షణ సమయంలో అన్ని సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలలో శిక్షణ మరియు పోస్టల్ బ్యాలెట్ వినియోగం కొరకు గదులను పరిశీలించారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్, ట్రైనింగ్ నోడల్ అధికారి/ ఎంపీడీవో సత్తయ్య, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి / మర్పల్లి తహసిల్దార్ గణేష్, వికారాబాద్ తహసిల్దార్ లక్ష్మీనారాయణ, ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.ఉశీఏ

# ప్రపంచంలోనే అతి పెద్దది.. ఏపీలో ఎలక్ట్రిక్ వాహన యూనిట్


అమరావతి: జర్మనీకి చెందిన ప్రముఖ విద్యుత్ బస్సులు, ట్రక్కుల తయారీ సంస్థ పెప్పర్ మోషన్ ప్రపంచంలోనే అతిపెద్ద తయారీ యూనిట్‌ను ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేస్తోంది. చైనా వెలుపల ఈ స్థాయిలో భారీ యూనిట్ ఏర్పాటు చేస్తున్నామని, ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదిరినట్లు పెప్పర్ మోషన్ జీఎంబీహెచ్ ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ భారీ పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తూరు జిల్లా పుంగనూరులో 800 ఎకరాలు కేటాయించడంతో పాటు పలు రాయితీలను ఇచ్చింది. సుమారు రూ.4,640 కోట్లు (600 మిలియన్ అమెరికన్ డాలర్లు) పెట్టుబడితో ఏర్పాటు చేసే ఈ పరిశ్రమ ద్వారా 8080 మందికి ఉపాధి లభిస్తుంది. టెస్లా మాదిరి అంతర్జాతీయ ప్రమాణాలతో సమీకృత ఎలక్ట్రిక్ బస్ అండ్ ట్రక్ తయారీ యూనిట్‌తో పాటు డీజిల్ బస్సులు, ట్రక్కులను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చే రిట్రో ఫిట్టింగ్, 20 జీడబ్ల్యూహెచ్ సామర్థ్యం ఉండే బ్యాటరీ తయారీ యూనిట్, విడిభాగాల తయారీ యూనిట్లు కూడా ఇక్కడ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపింది.



# సంపాదకీయం

## పార్లమెంట్ ఎన్నికలే లక్ష్యంగా పార్టీల వ్యూహాలు

ఐదురాష్ట్రాల ఎన్నికల పక్రియ డిసెంబర్ మొదటి వారంలోనే ముగియనున్నది. ఐదు రాష్ట్రాల్లోనూ నవంబర్ నెలాఖరు లోపే పోలింగ్‌ను ముగించాలని ఎన్నికల కమిషన్ నిర్ణయించింది. బహుశా, డిసెంబర్‌లో ప్రారంభ మయ్యే పార్లమెంటు శీతాకాల సమావేశాలకు ఒక కీలకమైన ఎజెండాను మోదీ సర్కార్ నిర్ణయించు కుని ఉండవచ్చు. అంతకుముందే ప్రభుత్వ ఎజెండా ఏమిటన్నది ప్రజలు నిర్ణయించాలి. ప్రధానంగా వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించే లక్ష్యంగా బిజెపి ఎన్నికల వ్యూహంతో ముందుకు సాగే అవకాశం ఉంది. అయితే ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు ఎలా ఉన్నా బిజెపి మేకపోతు గాంభీర్యంతో ముందుకు సాగడం ఖాయం. అయితే ఎన్నికల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఎక్కడా ప్రతిఫలించడం లేదు. రైతుబంధు దుబారాను చర్చించడం లేదు. రూపాయికి కిలో బియ్యం ఇవ్వడమే దారుణమంటే.. ఇంకా సన్నబియ్యం ఇస్తామని ఆకట్టుకుంటున్నారు. ఆరోగ్యశ్రీ కన్నా ఆసుపత్రులను అభివృద్ధి గురించి పట్టించు కోవడం లేదు. ఇలా తెలంగాణ సమస్యలే కాదు దేశ సమస్యలు అస్సలు చర్చకు రావడం లేదు. పార్లమెంటులో ప్రజల సమస్యలను చర్చించే ఆనవాయితీని మోడీ ప్రభుత్వం పూర్తిగా విస్మరించలేదు. జిఎస్టీ ద్వారా వస్తున్న బాధలు పట్టించుకోవడం లేదు. ఎక్కడికక్కడ జిఎస్టీపై ఇకనుంచి చర్చ జరగాలి. జిఎస్టీతో జరుగుతున్న వాతలపైనా చర్చించాలి. వివిధ రంగాల ద్వారా ప్రజలపై ఎలా భారం పడుతుందో చర్చించాలి. విపక్షాలు కావచ్చు..ఆయా రాష్ట్రాల్లోని



ప్రాంతీయ పార్టీలు కూడా దీనిపై ప్రజల్లో చర్చ చేయాలి. అయితే ఇదే ఒక్కటే కాదు అనేక అంశాలపై ఈ ఎన్నికల ద్వారా చర్చించి.. రేపటి పార్లమెంట్ ఎన్నికల వరకు అన్ని అంశాలపై చర్చ జరిగేలా చేయాలి. ఈ ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు ఎలావున్నా ప్రధానమంత్రి నరేంద్రమోదీ దృష్టి ఇప్పటికే వచ్చే వేసవిలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలపైనే ఉన్నదని చెప్పక తప్పదు. ఈ ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం, నిర్వహణను ఆయన ఇప్పటికే మోదీ కేంద్రీకృత ఎన్నికలుగా మార్చారు. అందువల్ల ఆయా రాష్ట్రాల్లో కలుగుతున్న అనర్థాలను చర్చించాలి. ఎక్కడిక్కడ బిజెపి నేతలను నిలదీస్తూ వారి అభిప్రాయాలను కూడగట్టాలి. ఇలా ఎన్నికల్లో ప్రజల బాధలను ప్రభుత్వానికి ఎజెండాగా చేయాలి. ప్రస్తుత ప్రచార సరళిని సార్వత్రిక ఎన్నికల వరకూ కొనసాగించాలి. కేంద్రం అనుస రిస్తున్న దుర్మార్గ నిర్ణయాల విషయంలో మోదీని ఢీకొనడంపై దృష్టి మరింతగా సారించాల్సి ఉంది. ఐదు రాష్ట్రాల్లో ప్రతిపక్షాలకు ఒక వేళ విజయాలు లభించినా రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఆయా అంశాలపై వాటి వైఖరి ఏంటన్నది నిలదీయాలి. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఈ అయిదు రాష్ట్రాల్లో ఓడిపోయింది. ఉత్తర భారతంలో హిందీ ప్రాంతాలైన మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారం హస్తగతం చేసుకుంది. తెలంగాణలో కేసీఆర్ రెండవసారి అధికారానికి వచ్చారు. మిజోరంలో మిజో నేషనల్ ఫ్రంట్‌నే యథాప్రకారం విజయం వరించింది. 2018లో మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్‌లలో అంతకు ముందు 15 సంవత్సరాలుగా అధికారం లో ఉన్న బీజేపీని ఓడించినందుకు, రాజస్థాన్‌లో అధికారంలోకి వచ్చినందుకు కాంగ్రెస్ తనకు తిరుగులేదని భావించింది. కానీ మధ్యప్రదేశ్‌లో అధికారన్ని కాంగ్రెస్ నుంచి బిజెపి హస్తగతం చేసుకుంది. ఈ క్రమంలో మోడీ ఘన విజయాలపైన కాకుండా మోడీ వైఫల్యాలను ప్రజలు ఎజెండాగా చేసుకోవాలి. అప్పుడే మోడీ కళ్లు తెరిచి ప్రజలవైపు చూస్తారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ప్రభావం లోక్‌సభ ఎన్నికలపై తప్పకుండా పడుతుంది. పదేళ్లుగా అధికారంలో ఉన్న మోదీకి, ఈ ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలను కత్తిమీద సాములా ఎదుర్కోవాల్సిన పరిస్థితి రావాలి. ప్రజలు తము కట్టిన పన్నులతో అధికారంలో ఉన్న వారు సరదాలు తీర్చుకునే దుస్థితి పోవాలి. బీజేపీకి ఎప్పటిలా మోదీ ఆకర్షణ, జాతీయ వాదం, హిందూత్వ, డబుల్ ఇంజన్ సర్కార్‌తో పాటు ప్రతిపక్షాల అవినీతి, కుటుంబపాలనపై విరుచుకుపడడం ప్రధాన అస్త్రాలుగా ఉన్నాయి. తాజాగా మహిళా రిజర్వేషన్‌ను ఉపయోగించుకోవడానికి కూడా ప్రయత్నిస్తోంది. ప్రజలు చైతన్యం కాకుంటే పాలకులు ఎప్పుడూ స్వారీ చేస్తూనే ఉంటారు. ఈ క్రమంలో తాము కోల్పోయిన ఓబీసీ, దళిత, ఆదివాసీ, మైనారిటీ ఓటు బ్యాంకును తిరిగి పొందేందుకు కాంగ్రెస్ ఒక పథకం ప్రకారం ప్రయత్నిస్తోంది. కలుగణన అంశాన్ని ఆధారంగా అందలం ఎక్కాలని చూస్తోంది. బిహార్‌లో కులాల ఆధారంగా జరిగిన సర్వే ప్రకటించిన తర్వాత దేశంలో కాంగ్రెస్‌కు ఒక బలమైన సైద్ధాంతిక భూమిక లభించింది. మోదీ పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును మోదీ ఆమోదింపజేశాక,మహిళా ఓటు బ్యాంక్ దెబ్బతినే ప్రమాదం ఏర్పడింది.ఈ క్రమంలో ప్రతిపక్షాలు తమ వ్యూహాన్ని మరింత పటిష్ఠం చేసుకునే అవకాశాన్ని కులగణన ద్వారా పొందాలని చూస్తున్నాయి. ఈ నేపథ్యంలో జరగనున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో దీనిని జాతీయ ఎజెండా చేయాలని ప్రయత్నిస్తున్నాయి. హిందూత్వ ప్రభావ పరిధిలోంచి ఆయా కులాలు బయట పడకుండే చూడాలన్నది మోదీ నాయకత్వంలోని బీజేపీ లక్ష్యంగా ఉంది. కులగణన ద్వారా హిందువులు విభజనకు గురికాకుండా ఐక్యం చేయాలన్నది మోడీ ఆలోచన. దానిని గండికొట్టి లబ్దిపొందాన్నది కాంగ్రెస్ ఎజెండా. అయితే కులాల అస్తిత్వాన్ని, వాటికి లభిస్తున్న అవకాశాలను ఒక చర్చనీయాంశంగా మార్చి తమకు అనుకూలంగా మార్పు చేసేందుకు కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయి. ఒక రకంగా ప్రతిపక్షాల ఎజెండా బీజేపీ హిందూత్వ వాదానికి ఒక సవాల్ లాంటిదనే చెప్పలి.

# రైతన్నకు తప్పని సాగునీటి కష్టాలు

- వంబర్ చివరి వరకే నీటి విడుదలకు అవకాశం
- చివరాయకట్టుకు అందని సాగునీరు
- మళ్లీ రిజర్వాయర్‌ల్లోకి నీళ్లు వస్తేనే ఆశ
- పంటలు ఎండిపోతున్నాయని అన్నదాతల ఆందోళన



నంద్యాల,నవంబర్17: సీమ ప్రాంతాల్లో రైతన్నకు సాగునీటి కష్టాలు తప్పడం లేదు. ఈ ఏడాది వర్షాలు ఆశించినంతగా పడకపోవడం, పై నుండి వచ్చిన వరద నీటిని జిల్లాకు ఖరీఫ్, రబీ సాగుకు అవసరమైన నిల్వ ఉంచుకునే రిజర్వాయర్లు లేకపోవడం వంటి కారణాలు రైతన్నకు శాపంగా మారుతున్నాయి. ఖరీఫ్‌లో రైతులు సాగు చేసుకున్న పంటలకు కూడా పూర్తి స్థాయిలో నీటిని ఇవ్వలేని పరిస్థితి ఉంది. రబీ సీజన్‌లో వర్షాలు కురుస్తాయనే ఆశతో రైతులు వరి, మిరప, పత్తి, జొన్న, శనగ తదితర పంటలను సాగు చేశారు. కానీ ప్రకృతి కరుణించకపోవడంతో రైతులు రబీలోనూ కష్టాలు తప్పడం లేదు.÷-రస్తుతం సుంకేసుల బ్యారేజ్‌లో 80 వేల క్యూసెక్కుల నీరు, శ్రీశైలం రిజర్వాయర్‌లో 65 టిఎంసిల నీరు మాత్రమే నిల్వ ఉంది. తెలుగు గంగ రిజర్వాయర్‌లో 5 టిఎంసిలు, గోరుకల్లు రిజర్వాయర్లో ప్రస్తుతం 5.9 టిఎంసిలు, అవుకు రిజర్వాయర్‌లో 1.4 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఈ రిజర్వాయర్‌లలో ఉన్న నీటి లభ్యతను బట్టి వెలుగోడు రిజర్వాయర్ కింద సాగు చేసుకున్న పంటలకు ఈ నెల చివరి వరకు, గోరుకల్లు, అవుకు రిజర్వాయర్ కింద సాగు చేసుకున్న పంటలకు డిసెంబర్ చివరివరకు వార బంధీ ప్రకారం నీళ్లు ఇస్తామని నీటి పారుదల శాఖ అధికారులు వెల్లడిస్తున్నారు. కెసి కెనాల్ కింద సాగు చేసుకున్న వరి, మిర్చి, మినుము పంటలకు పూర్తి స్థాయిలో నీళ్లు ఇవ్వలేమని అధికారులు పేర్కొంటున్నారు. వెలుగోడు బాలెన్సింగ్ రిజర్వాయర్‌లో ఉన్న 5 టిఎంసిల నీటిలో కేవలం 3 టిఎంసిలు మాత్రమే పంట పొలాలకు వాడుకోవడానికి అవకాశం ఉంది. మిగిలిన 2 టిఎంసిలు తాగునీటి అవసరాల కోసం ఉంచారు. ఇదే పరిస్థితి అన్ని రిజర్వాయర్‌లలో ఉంది. రబీలో సాగు చేసిన పంటలకు కెసి కింద చివరి ఆయకట్టు వరకు నీళ్లు రావడం లేదని, సాగునీరు ఇవ్వాలని నంద్యాల నియోజకవర్గంలోని నంద్యాల, గోస్పాడు మండలం, ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని సిరివెళ్ల, రుద్రవరం, ఆళ్లగడ్డ, చాగలమర్రి, దొర్నిపాడు మండలాల అన్నదాతలు ఆందోళన బాటపట్టారు.

నీళ్లు ఇవ్వకుంటే పంటలు ఎండిపోతాయని రైతులు వాపోతున్నారు. ఈ ప్రాంతాల్లో ఎక్కువగా ఖరీఫ్‌లో వరితో పాటు మినుము, మిరప, జొన్న, పత్తి తదితర పంటలు సాగు చేశారు. ఎక్కువగా వరి మినుము, మిరప స్టాండింగ్ పంటలు ఉన్నాయి. ఈ పంటలకు చివరి ఆయకట్టు వరకు నీళ్లు పంటలకు అందడం లేదని, పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. చివరి ఆయకట్టు వరకు అధికారులు నీళ్లు ఇవ్వకుంటే తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంది. వార బందీ కింద ఇక కేవలం పదిరోజులే ఇచ్చే అవకాశం కెసి కెనాల్‌కు ఉంది. ఆ తరువాత ముచ్చుమర్రి ఎత్తిపోతల స్కీమ్ నుండి పంపింగ్ ద్వారా నీళ్లు కెసికి తీసుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం నీటి నిల్వలను పట్టి చూస్తే రైతన్నకు నీటి కష్టాలు తప్పేలా లేవనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఈ పది రోజుల్లో వరుణుడు కరుణిస్తేనే రైతన్నకు నీటి కష్టాల బయటే పడే అవకాశం ఉంటుందని నీటి పారుదల అధికారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నంద్యాల జిల్లాలో ఇరిగేషన్ అధికారులు నవంబర్ నెల చివరి వరకు మాత్రమే సాగునీరు అందిస్తామని ప్రకటిస్తున్నారు. అందువల్ల జిల్లాలో పంటలు సాగు చేసుకున్న రైతాంగం తీవ్రంగా నష్టపోతారు.

లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టిన రైతులు సాగు నీటి ప్రకటనల వల్ల తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం రైతాంగాన్ని దృష్టిలో ఉంచుకొని జనవరి నెల చివరి వరకు కెసి కెనాల్, తెలుగంగ కాలువ ద్వారా సాగునీరు విడుదల చేసి పంటలు ఎండిపోకుండా చూడాలి. రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు. పంట చేతికి రావాలంటే సాగు నీరు చాలా అవసరం.. కాబట్టి కెసి కెనాల్‌కు రెగ్యులర్ గా నీళ్లు ఇచ్చి మిర్చి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు. ఇప్పటికే చాలాచోట్ల ఏంచేయాలో అర్థంకాక ఆకాశం వైపు చూస్తే మేఘాలు కూడా కరుణించడం లేదని ఆందోళన చెందుతున్నారు. భూమిని నమ్ముకుని పెట్టుబడికి అప్పులు చేశామని,కాలువకు నీరు రాకపోతే పంటలు ఎండిపోయి అప్పులపాలు కావాల్సిందేనని వాపోతున్నారు.

# కృష్ణాతీరంలో ఎత్తిపోతలకు గండి

## క్రమంగా తగ్గుతున్న ఆయకట్టు - అధికారులు పట్టించుకోవడం లేదంటున్న రైతులు

మహబూబ్‌నగర్,నవంబర్17: కృష్ణానదీ తీరంలో ఉన్న ఎత్తిపోతల పథకాల కింద ఆయకట్టు క్రమేపీ తగ్గుతోంది. కాలువల పూడిక తీత పనులు పూర్తి కావడం లేదు. దీంతో రైతులు నీరు మళ్లించు కోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు .ప్రస్తుతం అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని రైతులు తెలిపారు. అన్ని ఎత్తిపోతల పథకాలు గతంలో ఐడీసీ అధికారుల పర్యవేక్షణలో ఉండేవి. ఉన్నత స్థాయి అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడడం లేదు. పర్యవేక్షణ లేకుండా పోవడంతో పథకాల అధ్యక్షులు చేసిందే పని అన్నట్లు తయారైంది. పథకాల నిర్వహణ స్వచ్ఛంద సంస్థలు పరిశీలించేవి .ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా పోయింది. ఎత్తిపోతల పథకాల కాలువలకు లైనింగ్ ఏర్పాటు చేయాలని 2015లో అధికారులు రూ.2.28 కోట్లతో ప్రతిపాదనలు పంపించారు. పలుమార్లు అధికారులతో మాట్లాడినా పట్టించుకోవడం లేదని మడుమాల్ పథకం అధ్యక్షుడు శంకరలింగం చెప్పారు. డ్రాపులకు తూములు బిగించలేదన్నారు. వేతనాలు రావడం లేదని ఉపాధిహామీ కూలీలు పనిచేయడానికి ముందుకు రావడం లేదన్నారు. చాలా మంది రైతులు నది నుంచి పైపులైన్లు వేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అధికారులు కాలువలను పట్టించుకోవడం లేదు. గతంలో ఒక్కొక్క పథకం కింద వెయ్యి ఎకరాలకు పైగా ఉండే ఆయకట్టు వందల ఎకరాలకు పరిమితమైంది. చాలా కాలువల్లో జమ్ము మొలిచి నీరు ముందుకు కదలడంలేదు. పెద్ద కాలువ నుంచి పొలాలకు నీరందించే పిల్ల కాలువలకు డ్రాపులు చాలాచోట్ల పాడైపోయి నీరు వృథా అవుతున్నాయి. కృష్ణా, మాగనూరు మండలాలలో ఐదు ఎత్తిపోతల పథకాలు



ఉన్నాయి. అన్నిచోట్లా ఇదే పరిస్థితి నెలకొంది. రెండేళ్ల క్రితం పథకాలకు మరమ్మతులు చేసినా కాలువలను పట్టించుకోలేదు. దీంతో రైతులు అక్కడకక్కడా మరమ్మతులు చేసుకున్నా ఫలితం ఉండటం లేదు. చాలా చోట్ల కాలువలు పూడుకుపోయాయి. పలు చోట్ల గండ్లు పడ్డాయి. ముడుమాల్ ఏ, బీ పథకాల కింద 1700 ఎకరాల కు పైగా సాగునీరందేది. ప్రస్తుతం 600 ఎకరాలకు మాత్రమే. వస్తోంది. చివరి వరకూ నీరు వెళ్లడంలేదు. మధ్యలోనే కాలువలు తెగి నీరు వృథాగా పోతోంది. ఎత్తిపోతల పథకం కింద పంటలు సాగుచేయడానికి రైతులు భయపడుతున్నారు. పెద్ద కాలువలలో చాలా చోట్ల జమ్ము పెరిగింది. ప్రధానంగా కాలువలకు లైనింగ్ లేకపోవడంతో ఆయకట్టు గణనీయంగా తగ్గుతోందని రైతులు తెలిపారు. మురహరిదొడ్డి పథకం దాదాపు 40 ఏళ్ల క్రితం ఏర్పాటైంది. అధ్యక్షులు మారుతున్నా కాలువల తీరు మాత్రం మారడం లేదని రైతులు వాపోతున్నారు .గతంలో 1600 ఎకరాలకు పైగా నీరందించే ఈ పథకం ఇప్పుడు 800 ఎకరాలకు కూడా ఇవ్వడం లేదు. పూడిక తీయడానికి ఏటా రూ.లక్షలలో ఖర్చు పెడుతున్నామని, లైనింగ్ ఏర్పాటు చేస్తే పూర్వంలా సాగునీరందించవచ్చని తెలిపారు

## జమ్ముకశ్మీర్?లో ఎన్?కౌంటర్?

### ఐదుగురు ఉగ్రవాదులు హతం

: జమ్ముకశ్మీర్?లో జరిగిన ఎన్?కౌంటర్?లో ఐదుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. కశ్మీర్?లోని కుల్?గామ్ జిల్లాలో శుక్రవారం ఉదయం ఈ ఘటన జరిగింది. భద్రతాదళాలు, పోలీసులు సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్?లో మృతిచెందిన ముష్కరులను లష్కరే తొయిబా ఉగ్రవాద సంస్థకు చెందిన వారిగా అధికారులు గుర్తించారు.అధికారులు తెలిపిన సమాచారం ప్రకారం.. జమ్ముకశ్మీర్? కుల్?గామ్? జిల్లా నెహామా ప్రాంతంలో ముష్కరులు ఉన్నారన్న సమాచారం భద్రతా బలగాలకు గురువారం అందింది. పోలీసులు, సీఆర్?పీఎఫ్, ఆర్మీకి చెందిన 34 రాష్ట్రీయ రైఫిల్స్? బృందాలు, 9 పారామిలటరీ బృందాలు ఉగ్రవాదులు ఉన్న ప్రాంతాన్ని చుట్టుముట్టాయి.

ఈ క్రమంలో తనిఖీలు జరుపుతున్న భద్రతా సిబ్బందిపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. దీంతో సెర్చ్ ఆపరేషన్ ఎన్?కౌంటర్?గా మారింది. గురువారం ఇరు వర్గాల మధ్య కాల్పులు జరిగాయి. రాత్రి వేళ కాల్పులకు విరామం ఇచ్చిన భద్రతా సిబ్బంది.. ఆ ప్రాంతం నుంచి ఎవరూ బయటకు వెళ్లకుండా పహారా కాశారు.

# పదిహేడు సీట్లలో బోణీ కొట్టని గులాబీ పార్టీ!

హైదరాబాద్, నవంబర్ 17 రాష్ట్రంలో రెండుసార్లు అధికారం చేజిక్కించుకున్న బీఆర్ ఎస్.. ఇప్పటి వరకు 17 అసెంబ్లీ స్థానాల్లో మాత్రం ఖాతా తెరువలేదు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ని 10 నియోజకవర్గాల్లో, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 7 సీట్లలో ఇప్పటి వరకు ఒక్కసారి కూడా ఆ పార్టీ గెలువలేదు. ఈసారి వాటిలో కొన్నింటినైనా దక్కించుకుని, బోణీ కొట్టాలని బీఆర్ఎస్ ముఖ్య నేతలు ప్రయత్నాలు చేస్తు న్నారు. గ్రేటర్ లోని మూడు సీట్లతో పాటు ఉమ్మడి ఖమ్మంలోని ఏడు స్థానాల్లో సత్తా చాటాలని ప్రణాళికలు రచిస్తున్నారు. ఉమ్మడి ఖమ్మంలోని మధిర, సత్తుపల్లి, అశ్వా రావుపేట, భద్రాచలం, ఇ÷-లలెందు, పినపాక, వైరా సీట్లలో ఇప్పటి వరకు బీఆర్ఎస్ గెలువలేదు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది స్థానాలకు గాను బీఆర్ఎస్ నుంచి జలగం వెంకట్రావు (కొత్తగూడెం) ఒక్కరే గెలిచారు. పాలేరు ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థిగా తుమ్మల నాగేశ్వర్ రావు విజయం సాధించారు. వైసీపీ తరపున ఖమ్మం ఎంపీగా గెలిచిన పొంగులేటి శ్రీని వాస్ రెడ్డితో పాటు అదే పార్టీ నుంచి ఎమ్మెల్యేలుగా గెలిచిన మదన్ లాల్(వైరా), పాయం వెంకటే శ్వర్లు (పినపాక), తాటి వెంక టేశ్వర్లు (అశ్వారావుపేట), కాంగ్రెస్ నుంచి గెలిచిన పువ్వాడ అజయ్ (ఖమ్మం), కోరం కనుకయ్య (ఇల్లందు) బీఆర్ఎస్ లో చేరారు. ఇక 2018 ఎన్నికల్లో వీళ్లందరికీ టికెట్లు ఇచ్చినా ఖమ్మం నుంచి ఒక్క పువ్వాడ అజయ్ మాత్రమే బీఆర్ఎస్ నుంచి గెలిచారు.

2018లో కాంగ్రెస్, టీడీపీ నుంచి గెలిచిన కందాల ఉపేందర్ రెడ్డి (పా లేరు), వనమా వెంకటేశ్వర్ రావు (కొత్తగూడెం), హరిప్రియ నాయక్ (ఇల్లందు), రేగా కాంతారావు (పినపాక), మెచ్చా నాగేశ్వర్ రావు (అశ్వారావుపేట), సండ్ర వెంకటవీరయ్య (సత్తుపల్లి), ఇండిపెం డెంట్ గా గెలిచిన రాములు నాయక్ (వైరా) తర్వాత బీఆర్ఎస్ లో చేరారు. వీరిలో రాములు నాయక్ తప్ప మిగతా ఆరుగురికి మళ్లీ టికెట్ ఇచ్చారు. వైరాలో మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ ను పోటీకి దిం చారు. ఇప్పటి వరకు ఖాతా తెరువని ఈ ఏడు స్థానాలకు గాను కనీసం నాలుగైదు చోట్ల ఈసారి ఎలాగైనా గెలవాలని బీఆర్ఎస్ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని గోషామహల్, ఎల్బీ నగర్, మహేశ్వరం నియోజకర్గాలతో పాటు ఫ్రెండ్లీ పార్టీ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నాంపల్లి, చార్మినార్, చాంద్రాయణగుట్ట, కార్వాన్, మలక్ పేట, బహదూర్ పురా, యాకత్ పురా స్థానాల్లోనూ బీఆర్ఎస్ ఖాతా తెరువలేదు. 2018లో కాంగ్రెస్ నుంచి గెలిచిన సబితా ఇంద్రారెడ్డి(మహేశ్వరం), సుధీర్ రెడ్డి(ఎల్బీనగర్) బీఆర్ఎస్ లో చేరారు. సబితను మంత్రివర్గంలోకి తీసుకోగా, సుధీర్ రెడ్డికి మూసీ రివర్ ఫ్రంట్ చైర్మన్ పదవి ఇచ్చా రు. ఆ ఇద్దరు నేతలు ఇప్పుడు బీఆర్ఎస్ నుంచి పోటీ చేస్తున్నారు.

ఈ రెండు సీట్లలో గెలిచి తీరా లనే పట్టుదలతో పని చేస్తున్నారు. వీటితో పాటు గోషామహల్ లోనూ గెలవాలని ప్రయత్నిస్తున్నారు. ఎంఐఎం తమకు ఫ్రెండ్లీ పార్టీ కాబట్టి ఆ స్థానాల్లో పోటీ నామమాత్రమేనని కేసీఆరే స్వయంగా చె ప్పారు. ఇటీవల టీడీపీ అధ్యక్షుడు కాసాని బీఆర్ఎస్ లో చేరిన సమయంలోనూ కేసీఆర్ ఇదే విషయం చెప్పారు.

# అభ్యర్థులను నీడలా ఫాలో అవుతున్న షాడో టీంలు!

హైదరాబాద్, నవంబర్ 17 ఎలక్షన్ కోడ్ అమలుపై పోలీసులు స్పెషల్ ఫోకస్ పెట్టారు. ప్రచారాలు, సభలు, సమావేశాలప్పుడు ఎలక్షన్ కమిషన్(ఈసీ) నిబంధనలు పాటించనోళ్లపై కేసు లుపెడుతున్నారు. ఇందుకు అభ్యర్థుల వెంట ఇద్దరు కానిస్టేబుల్స్‌తో పాటు షాడో టీమ్స్ ఏర్పాటు చేశార

. ఇంటలిజెన్స్, స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్స్‌తో నిఘా పెట్టారు. నామినేషన్స్ ఉపసంహరణ ముగిసిన తర్వాత ప్రధాన పార్టీల అభ్యర్థులను, వారి అనుచరులను నీడలా అనుసరిస్తున్నారు. ఇందుకోసం గ్రేటర్ హైదరాబాద్ లోని 3 కమిషనరేట్ల పరిధిలో 120 షాడో టీమ్స్ పనిచేస్తు న్నాయి. ఒ క్కో టీమ్‌లో ఇద్దరు కానిస్టేబుల్స్.. అభ్యర్థులను నిరంతరం ఫాలో చేస్తూ కార్యకర్తలతో కలిసి ప్రచా ర్యాలీ రోడ్ షోలలో పాల్గొంటున్నారు. ఎప్పటికప్పుడు రిపోర్ట్‌ను స్థానిక డీసీపీలు, రిటర్నింగ్‌ఆఫీసర్, ఈసీకి ఆన్‌లైన్‌లో పంపిస్తున్నారు. ఉల్లంఘించేవాళ్లపై కేసులు పెడుతున్నారు.ఈ సీక్రెట్ ఆపరేషన్ లో ఎమ్మెల్యే అభ్యర్థుల ప్రచారంలో కార్యకర్తలతో పాటు పోలీసులు కూడా కలిసిపోతున్నారు. ని యోజకవర్గాల పార్టీ ఆఫీసులలో రాత్రీపగలు మఫ్టీలో తిరుగుతున్నారు. అభ్యర్థుల ప్రోగ్రామ్స్ వివరా లతో పాటు డబ్బుల పంపిణీ, ఓటర్లను ప్రలోభపెట్టేందుకు ఇస్తున్న గిఫ్ట్‌లను గుర్తించి ఈసీకి సమా చారం చేరవేస్తున్నారు. స్థానిక బూత్ లెవల్ కార్యకర్తల వివరాలను సేకరిస్తున్నారు.

డబ్బు పంపిణీకి ఎక్కువగా అవకాశాలు ఉన్న ప్రాంతాలను గుర్తించి రిపోర్ట్ సిద్ధం చేస్తున్నారు. ప్రరచార రథాలు, జెం డాలు, రోడ్‌షోలు, ఇంటింటి ప్రచారం ఇలా అభ్యర్థులు పాల్గొనే ప్రతి కార్యక్రమానికి సంబంధిం చిన పూర్తి సమాచారం పోలీసులు సేకరిస్తున్నారు.

వివాదాస్పద కామెంట్లు, గొడవలను రికార్డ్ చేస్తున్నారు. నేతల రోజువారీ ఖర్చులను తెలుసుకుంటున్నారు. హవాలా క్యాష్ ట్రాన్స్ పోర్ట్ కు సంబంధిం చిన వివరాలపైనా నిఘా వేశారు. ప్రచారాల్లో న్యూసెన్స్ కు పాల్పడేవారిపైనా కేసులు ఫైల్ చేస్తు న్నారు. ఇలా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి 43 కేసులు పెట్టారు.




## ఇలాగైతే సైబర్ నేరాలకు కళ్లెం వేయలేం..

మోస్ట్ కామన్ పాస్‌వర్డ్ అదేనట!

ఇటీవల కాలంలో సైబర్ మోసాలు, హ్యాకింగ్‌లు పెరిగిపోతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బలమైన పాస్‌వర్డ్‌లు పెట్టుకోవాలని పదేపదే సూచిస్తున్నా కొందరు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. '123456' ఇది అత్యధిక మంది వినియోగిస్తున్న మోస్ట్ కామన్ పాస్‌వర్డ్ అని అధ్యయనాలు తెల్పుతున్నాయి.

ఇలాంటి పాస్ట్‌వర్డ్‌లను క్రాక్ చేయడానికి సైబర్ నేరస్తులకు సెకన్ కంటే తక్కువ వ్యవధిలోనే సులువు అవుతుంది. అయినా యూజర్లలో పెద్దగా మార్పు రావడం లేదని తాజాగా ఓ అధ్యయనం ద్వారా




వెల్లడైంది. ఇప్పటికీ ఎక్కువ మంది ఉపయోగిస్తున్న పాస్‌వర్డ్ '123456' అని పనామా కేంద్రంగా పనిచేస్తున్న నార్డ్‌పాస్ అనే సాఫ్ట్‌వేర్ కంపెనీ తెలిపింది.

# అమెజాన్‌లో కారు కొనుగోలు చేయాలా.?

## త్వరలో వాస్తవం కాబోతోంది..

ఆన్‌లైన్ షాపింగ్ ఫ్లాట్‌ఫాం అమెజాన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఎలక్ట్రానిక్ గూడ్స్ నుంచి ఫ్యాషన్, హెూం యుటిలిటీ ఇలా అన్ని రకాల వస్తువులు దొరుకుతుంటాయి.




భారతదేశంలో ఆన్‌లైన్ షాపింగ్‌కి జనాలు కూడా బాగానే అలవాటయ్యారు. ఇదిలా ఉంటే కార్లను ఈ-కామర్స్ ఫ్లాట్‌ఫారంలో కొనుగోలు చేసే రోజు దూరంలో లేదు, ఇది త్వరలోనే కార్యరూపం దాల్చబోతోంది.

అమెజాన్‌లో కారు కొనాలా..? అయితే ఇది కొన్ని రోజుల్లో వాస్తవం కాబోతోంది. అమెజాన్ ఆటోమోటివ్ రంగంలోకి అడుగుపెట్టింది. వర్చువల్ షోరూం ఎక్స్‌పీరియన్స్ ఇవ్వడమే కాకుండా వివిధ బ్రాండ్లకు సంబంధించి కార్లను ధరలు, ఫీచర్లను పోల్చి చూసేలా కస్టమర్లకు సేవలు అందించబోతోంది. దీని కోసం హ్యుందాయ్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. దీంతో పాటు వినియోగదారులు వెబ్‌సైట్ ద్వారా కారు భాగాలు, ఇతర ఉపకరణాలు కొనుగోలు చేయవచ్చు. అమెజాన్ తీసుకున్న ఈ స్టెప్ కార్ల కొనుగోలు ప్రక్రియను సులభతరం చేస్తుంది, డీలర్‌షిప్ విజిబిలిటీని మెరుగుపరుస్తుంది.

%ాఖుఎఅఎవంష్ఘుఋు%: మమ్మల్ని క్షమించండి.. సరైన సమయానికి రిలీజ్ చేయలేకపోతున్నాం

దీనికి ముందు అమెజాన్ యూజర్లు కార్ల కోసం ధరలను పోల్చి చూసే సదుపాయాన్ని కొన్ని దేశాల్లో అందించింది. అయితే వచ్చే ఏడాది నుంచి హ్యుందాయ్ డీలర్‌షిప్‌ల ద్వారా అమెజాన్‌లో అమ్మకానికి కార్ మోడళ్లను లిస్ట్ చేయనుంది. కస్టమర్లు సైట్ ద్వారా వివిధ కార్ ఆప్షన్లను ఎంచుకోవచ్చు. వారి పేమెంట్ పద్ధతుల ద్వారా కారును కొనుగోలు చేసి సమీపం డీలర్ వద్దను నుంచి కార్ తీసుకోవచ్చు. లేదంటే నేరుగా ఇంటి వద్దకే డెలివరీ చేసుకోవచ్చు. అమెజన్ ద్వారా లావాదేవీలు జరిగినప్పటికీ.. ఇందులో అసలు విక్రేతగా సదరు కార్ కంపెనీ డీలర్ ఉంటారు. డీలర్ షిప్‌ని కనెక్ట్ చేసే మధ్యవర్తిగా అమెజాన్ పనిచేస్తుంది. అయితే ఇతర కార్ కంపెనీలు, అమెజాన్‌తో జట్టుకడుతాయో లేదో చూడాలి. అమెజాన్ ద్వారా డీలర్లను దగ్గర చేయడంతో పాటు, వినియోగదారులకు అదనపు సౌకర్యాన్ని అందిస్తుంది. ఈ మేరకు హ్యుందాయ్‌తో అమెజాన్ సీఈఓ ఆండీ జాస్సీ భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నారు. ఇప్పటికే టెస్లా తన వెబ్‌సైట్ ద్వారా కార్లు కొనుగోలు చేసేలా డైరెక్ట్ టూ కన్స్యూమర్ అప్రోచ్ విధానాన్ని తీసుకువచ్చింది.

# యాక్సిస్ బ్యాంక్‌కు రూ.91 లక్షల జరిమానా - ఎందుకో తెలుసా!




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) గత కొంతకాలంగా నిబంధనలను అతిక్రమించే బ్యాంకుల లైసెన్సులు రద్దు చేస్తూ, మరి కొన్ని బ్యాంకులకు భారీ జరిమానాలు విధిస్తూ వస్తోంది. ఈ క్రమంలో ఇటీవల యాక్సిస్ బ్యాంక్, గోల్డ్ లోన్ అందించే మణప్పురం ఫైనాన్స్, ఫైనాన్స్ రంగానికి చెందిన ఆనంద్ రాఠి గ్లోబల్ ఫైనాన్స్ కంపెనీలకు భారీ జరిమానాలు విధించింది. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

నియమాలను అతిక్రమించిన కారణంగా యాక్సిస్ బ్యాంక్‌కు ఆర్‌బీఐ రూ. 90.92 లక్షలు, మణప్పురం ఫైనాన్స్‌కు రూ. 42.78 లక్షలు, ఆనంద్ రాఠి గ్లోబల్ ఫైనాన్స్‌కు రూ. 20 లక్షల జరిమానా విధించింది. కేవైసీ మార్గదర్శకాలను పాటించకపోవడం వల్ల యాక్సిస్ బ్యాంక్‌కు జరిమానా విధించినట్లు భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఒక ప్రకటనలో తెలిపింది. అంతే కాకుండా బ్యాంకింగ్ సర్వీస్ అవుట్‌సోర్సింగ్, కరెంట్ అకౌంట్స్ ఓపెన్ చేయడం, మేనేజ్ చేయడం వంటి ఇతర నియమాలను కూడా పాటించలేదని స్పష్టం చేసింది. నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలకు సంబంధించిన 'సిస్టమాటిక్ ఇంపోర్ట్ నాన్-డిపాజిట్ టేకింగ్ కంపెనీ అండ్ డిపాజిట్ టేకింగ్ కంపెనీ గైడ్‌లైన్స్ - 2016'ను సరిగ్గా పాటించనందుకు త్రిసూర్‌కు చెందిన మణప్పురం ఫైనాన్స్‌పై రూ. 42.78 లక్షల జరిమానా విధించినట్లు సెంట్రల్ బ్యాంక్ వెల్లడించింది.

నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ అయిన ఆనంద్ రాఠి గ్లోబల్ ఫైనాన్స్ లిమిటెడ్ కూడా 'నో యువర్ కస్టమర్' (%ఖ్జ%) నిబంధనలను పాటించనందుకు ఆనంద్ రాఠి గ్లోబల్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు కూడా రూ. 20 లక్షల జరిమానా విధించారు.




# మా ఆయన దేవుడి బిడ్డ..

## కోహ్లి సతీమణి భావోద్వేగం

వన్డే వరల్డ్‌కప్ 2023లో భాగంగా న్యూజిలాండ్‌తో జరిగిన తొలి సెమీఫైనల్లో టీమిండియా ఆటగాడు విరాట్ కోహ్లి 50 వన్డే సెంచరీలు పూర్తి చేసి చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే. విరాట్ ఈ ఘనత సాధించిన అనంతరం అతని భార్య, బాలీవుడ్ నటి అనుష్క శర్మ తీవ్ర భావోద్వేగానికి లోనైంది. అనుష్క శర్మ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఇలా రాసుకొచ్చింది. 'దేవుడు ఉత్తమ స్క్రిప్ట్ రైటర్ కోహ్లి! నీ తలరాతను గొప్పగా రాశాడు. నీ ప్రేమను దక్కించుకున్న నేను దేవుడికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. నిన్ను చూస్తుంటే, నీ ప్రదర్శనను గమనిస్తుంటే నాకనిపిస్తుంది. ఆడేకొద్దీ, పెరిగే కొద్దీ నీ సత్తా సామర్థ్యం పెరుగుతోంది. ఆటకోసం నిరంతరం నిజాయితీగా శ్రమించే నీవు నిజంగా దేవుడి బిడ్డవే' అంటూ భావోద్వేగ సందేశాన్ని పోస్ట్ చేసింది. ఈ పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరలవుతుంది. ఇదిలా ఉంటే, న్యూజిలాండ్‌తో జరిగిన సెమీఫైనల్లో భారత్ 70 పరుగుల తేడాతో గెలుపొంది, నాలుగో సారి వరల్డ్‌కప్ ఫైనల్స్‌కు చేరిన విషయం తెలిసిందే. అనంతరం నిన్న జరిగిన రెండో సెమీఫైనల్లో ఆస్ట్రేలియా.. సౌతాఫ్రికాను 3 వికెట్ల తేడాతో ఓడించి ఎనిమిదో సారి ఫైనల్స్‌కు అర్హత సాధించింది. అహ్మదాబాద్ వేదికగా భారత్-ఆసీస్‌ల మధ్య నవంబర్ 19న తుది సమరం జరుగనుంది.

# 20 ఏళ్ల తర్వాత ఆసీస్‌తో ఫైనల్ పోరు

## టీమిండియా బదులు తీర్చుకుంటుందా?

వన్డే ప్రపంచకప్-2023లో తుది సమరానికి సమయం అసన్నమైంది. నవంబర్ 19న అహ్మదాబాద్ వేదికగా జరగనున్న టైటిల్ పోరులో భారత్-ఆస్ట్రేలియా జట్లు అమీతుమీ తెల్చుకోనున్నాయి. ఈ ఫైనల్ పోరులో కంగారూలను చిత్తు చేసి 2003 వరల్డ్‌కప్ ఓటమికి బదులు తీర్చుకోవాలని భారత జట్టు భావిస్తోంది. మరోవైపు ఆస్ట్రేలియా కూడా ఎలాగైనా టీమిండియాను ఓడించి ఆరోసారి వరల్డ్ ఛాంపియన్స్‌గా నిలవాలని వ్యూహాలు రచిస్తోంది. కాగా ఇప్పటివరకు వన్డే వరల్డ్‌కప్ టోర్నీ ఫైనల్లో భారత్-ఆస్ట్రేలియా జట్లు ఒకే ఒకసారి తలపడ్డాయి. వన్డే వరల్డ్‌కప్ 2003లో జోహన్నెస్‌బర్గ్ వేదికగా ఫైనల్లో టీమిండియా- ఆసీస్ జట్లు పోటీ పడ్డాయి.

### వరల్డ్‌కప్ 2003 ఫైనల్లో ఏం జరిగిందంటే?

వన్డే ప్రపంచకప్-2023 ఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో టీమిండియా 125 పరుగుల తేడాతో ఘోర ఓటమి చవిచూసింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 50 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 359 పరుగుల భారీ స్కోర్ సాధించింది. ఆస్ట్రేలియా కెప్టెన్ రికీ పాంటింగ్(140 నాటౌట్) అద్భుతమైన సెంచరీతో చెలరేగాడు. పాంటింగ్‌తో పాటు డామియన్ మార్టిన్(88 నాటౌట్), ఆడమ్ గిల్‌క్రిస్ట్(57) పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడారు. ఈ మ్యాచ్‌లో టీమిండియా కెప్టెన్ సౌరవ్ గ?ంగూలీ ఏకంగా 8 మంది బౌలర్లు ఉపయోగించినప్పటికీ.. ఆసీస్ జోరును ఆపలేకపోయాడు.. హర్భజన్ సింగ్ ఒక్కడే రెండు వికెట్లు సాధించాడు. మిగితా బౌలర్లందరూ దారుణంగా విఫలమయ్యారు. స్టార్ బౌలర్ జవగాల్ శ్రీనాథ్ అయితే ఏకంగా 87 పరుగులు సమర్పించుకున్నాడు.

### వీరేంద్రుడి మెరుపులు..

అనంతరం 360 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఆదిలోనే బిగ్ షాక్ తగిలింది. తొలి ఓవర్‌లోనే మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్‌ను గ్లెన్ మెక్‌గ్రాత్ ఔట్ చేశాడు. అయినప్పటికీ మరో దాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ ప్రత్యర్థి బౌలర్లపై బౌండరీలతో విరుచుకుపడ్డాడు. కెప్టెన్ సౌరవ్ గంగూలీతో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం సెహ్వాగ్ చేశాడు. అయితే వరుస క్రమంలో సౌరవ్ గంగూలీ (24), మహ్మద్ కైఫ్ వికెట్లను భారత్‌తో కోల్పోవడంతో మళ్లీ



కష్టాల్లో పడింది. ఆ తర్వాత సెహ్వాగ్, రాహుల్ ద్రవిడ్ తమ అద్భుత ఇన్నింగ్స్‌లతో మ్యాచ్‌పై మళ్లీ ఆశలు రేపారు. కానీ 82 పరుగులతో అద్భుతంగా బ్యాటింగ్ చేస్తున్న సెహ్వాగ్.. లెహామన్ సంచలన త్రోకు రనౌటయ్యాడు. దీంతో భారత్ మళ్లీ కష్టాల్లో పడింది. అయితే సెహ్వాగ్ ఔటైన తర్వాత క్రీజులోకి వచ్చిన యువరాజ్ సింగ్, అప్పటికే క్రీజులో నిలదొక్కుకున్న రాహుల్ ద్రవిడ్ ఏమైనా అద్భుతాలు చేస్తారని అంతా భావించారు. కానీ ద్రవిడ్‌ను ఆండీ బిచెల్ అద్భుతమైన బంతితో బోల్తా కొట్టించాడు.

## వరల్డ్‌కప్ ఫైనల్.. రిహార్సల్స్ మొదలెట్టేసిన సూర్యకిరణ్ టీమ్! వీడియోలు

వన్డే వరల్డ్‌కప్-2023లో తుది సమరానికి రంగం సిద్ధమైంది. నవంబర్ 19న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా జరగనున్న ఫైనల్లో ఆస్ట్రేలియా-భారత జట్లు తాడోపేడో తెల్చుకోనున్నాయి. 20 ఏళ్ల తర్వాత మరోసారి వన్డే వరల్డ్‌కప్ ఫైనల్లో ఈ రెండు జట్లు తలడనునున్నాయి. ఆసీస్-భారత జట్లు చివరగా 2003 వరల్డ్‌కప్ ఫైనల్లో తలపడ్డాయి. అప్పుడు అనూహ్యంగా టీమిండియా.. ఆసీస్ చేతిలో ఓటమి పాలైంది. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. ప్రస్తుతం భారత జట్టు అద్భుతమైన ఫామ్‌లో ఉంది. ఈ మెగా టోర్నీలో ఇప్పటివరకు అజేయంగా నిలిచిన టీమిండియా.. ఆసీస్‌ను కూడా చిత్తుచేసి 12 ఏళ్ల నిరీక్షణకు తెరదించాలని భావిస్తోంది. ఇక అహ్మదాబాద్ వేదికగా జరగనున్న ఫైనల్ పోరును ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఆస్ట్రేలియా డిప్యూటీ పీఎం రిచర్డ్ మార్లెస్ ప్రత్యేక్షంగా వీక్షించనున్నారు. వీరితో పాటు పాటు కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా, గుజరాత్ ముఖ్యమంత్రి



భూపేంద్ర పటేల్.. సహా పలువురు ప్రముఖులు మ్యాచ్‌ను ప్రత్యక్షంగా తిలకించనున్నారు. ఈ క్రమంలో వరల్డ్‌కప్ ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు బీసీసీఐ పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తోంది. భారత వైమానిక దళానికి చెందిన సూర్య కిరణ్ ఏరోబాటిక్ బృందం విన్యాసాలు చేయబోతోంది.

తుది పోరు మొదలయ్యే పది నిమిషాల ముందు మోడీ స్టేడియంపై సూర్యకిరణ్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు ఆకాశంలో అద్భుత విన్యాసాలతో అలరించనున్నాయి. ఇందులో మొత్తం తొమ్మిది ఎయిర్‌క్రాఫ్ట్‌లు పాల్గొనున్నట్లు తెలుస్తోంది.

# మొదటి పది నిమిషాలు ఫ్రీ

యానిమల్ సినిమాను డిసెంబర్ 1న పాన్ ఇండియా లెవల్లో హిందీ, తెలుగు, తమిళ,మళయాళం భాషల్లోనూ విడుదల చేయనున్నారు. ఈక్రమంలో ఇప్పటికే విడుదలైన పాటలు, ట్రైలర్ ప్రేక్షకులను థ్రిల్‌కు గురి చేయగా అవి ఓ అంచనా వేయలేకుండా సినిమాలో సమ్‌థింగ్ ఉందనేలా ఉండడంతో సినీ అభిమానుల్లో క్యూరియాసిటీని మరింత పెంచాయి. అయితే సినిమా విడుదలకు ఇంకా 25 రోజుల సమయం ఉన్నప్పటికీ అప్పుడే అడ్వాన్స్ బుకింగ్స్ కూడా మొదలై టికెట్స్‌కు డిమాండ్ పెరిగింది. ఇటీవలే తెలుగులో ఫేమస్ షో అయిన బాలకృష్ణ అన్ స్టాపబుల్‌లో పాల్గొని సినిమా ప్రమోషన్స్ కూడా చేశారు.

ఇదిలాఉండగా ఇప్పుడు ఈ యానిమల్ సినిమా విషయంలో రెండు కీలక అప్డేట్స్ సోషల్‌మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి. థియేటర్లలో రిలీజ్‌కు ముందే సినిమాలోని మొదటి పది నిమిషాలను విడుదల చేయాలని ఆ చిత్ర యూనిట్ ఆలోచిస్తున్నదని వార్తలువస్తున్నాయి. అయితే గతంలో బాహుబలి వంటి ఒకటి రెండు సినిమాలు కూడా తమ చిత్రంలోని మొదటి పది నిమిషాలను సినిమా విడుదలకు ముందే అన్‌లైన్‌లో విడుదల చేశారు. ఇప్పుడు అదే ఫార్ములాను ఈ యానిమల్ చిత్ర బృందం చేస్తున్నదని సమాచారం. ఇక సినిమా నిడివి విషయంలోనూ కొన్ని వార్తలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి.





# సంక్రాంతికి వెంకటేశ్ అభిమానులకు డబుల్ పండుగ

**జనవరి 13న సైంధవ్ తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషలో వస్తున్న సైంధవ్**

టాలీవుడ్ హీరో వెంకటేశ్ టైటిల్ రోల్ పోషిస్తోన్న చిత్రం సైంధవ్. యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో వెంకటేశ్ 75వ సినిమాగా వస్తోన్న ఈ చిత్రానికి హిట్ ఫేం శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్నాడు. 2024 సంక్రాంతి కానుకగా జనవరి 13నతెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇదిలా ఉంటే తాజాగా సైంధవ్ ఫస్ట్ సింగిల్ అప్‌డేట్ అందించారు. ట్రాక్‌ను నవంబర్ 21న లాంఛ్ చేయనున్నట్టు ప్రకటించారు. సైంధవ్ ఫస్ట్ సింగిల్ త్వరలోనే అంటూ వెంకీ అండ్ టీం చిల్ అవుట్ మూడ్‌లో ఉన్న లుక్‌ను విడుదల చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. చంద్రప్రస్థ ఫిక్షనల్ పోర్ట్ ఏరియా బ్యాక్‌డ్రాప్‌లో సాగే మిషన్ నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రంలో జెర్సీ ఫేం శ్రద్దా శ్రీనాథ్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలీవుడ్ యాక్టర్ నవాజుద్దీన్ సిద్దిఖీ, ఆర్య, రుహానీ శర్మ, ఆండ్రియా జెర్మియా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రంతో బాలీవుడ్ యాక్టర్ నవాజుద్దీన్ సిద్దిఖీ టాలీవుడ్‌కు పరిచయమవుతున్నాడు. ఇప్పటికే మేకర్స్ సైంధవ్ పాత్రలను పరిచయం చేస్తూ లాంఛ్ చేసిన వీడియో నెట్టింట హల్ చల్ చేస్తోంది. సైంధవ్‌లో శ్రద్ధా శ్రీనాథ్ మనోజ్ఞగా, రుహానీ శర్మ డాక్టర్‌గా, నవాజుద్దీన్ సిద్దిఖీ వికాస్ మాలిక్ పాత్రలో, కోలీవుడ్ యాక్టర్ ఆర్య మానస్ పాత్రలో కనిపించనున్నారు. గ్లింప్స్ వీడియో సినిమాపై కు పెంచేస్తోంది. సైంధవ్ చిత్రాని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై బోయనపల్లి తెరకెక్కిస్తుండగా. నారాయణన్ సంగీతం అంది



బ్లాక్ డ్రస్ లో మెరిసిపోతున్న శ్రుతిహాసన్

నడుము అందాలతో టెంప్ట్ చేస్తున్న శ్రీలీల


ట్రాన్స్?ఫరెంట్ ఔట్‌ఫిట్‌లో పూనమ్ బజ్వా క్యూట్‌నెస్

బీచ్ ఒడ్డున అందాల విందు చేస్తున్న మౌనీరాయ్

జిమ్‌లో టైట్ డ్రస్‌లో పిచ్చెక్కిస్తున్న శ్రద్ధాదాస్

గోల్డ్ కలర్ చీరలో ధగధగా మెరిసిపోతున్న హన్సిక

కళ్లు చెదిరిపోయే అందాలు రితికా సూపర్ అంతే!



# కొత్త వెబ్ సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకు ఆర్య

వైవిధ్యభరితమైన సినిమాలు చేస్తూ? తనకంటూ సౌత్ ఇండస్ట్రీలో మంచి ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు కోలీవుడ్ స్టార్ హీరో ఆర్య . ఇక ఆర్య నటించిన తమిళ సినిమాలు తెలుగులో కూడా డబ్ అయ్యి మంచి విజయం సాధించాయి. అయితే ఆర్య ఓ కొత్త వెబ్ సిరీస్ తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఆర్య ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా వెబ్‌సిరీస్ 'ది విలేజ్'. మిలింద్ రాజు దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'అమెజాన్ ప్రైమ్ వీడియో'లో ఈ వెబ్ సిరీస్ విడుదల కానుంది. ఇప్పటికే ఈ సిరీస్ నుంచి వచ్చిన ఫస్ట్ లుక్‌తో పాటు టీజర్‌లు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ సిరిస్ నుంచి మేకర్స్ ట్రైలర్ విడుదల చేశారు. ఆర్య తన ఫ్యామిలీతో కలిసి రోడ్ ట్రిప్ కి వెళుతుండగా వారి వాహనం పాడవ్వడంతో ట్రైలర్ మొదలవుతుంది.

ఇక ట్రైలర్ గమనిస్తే.. తన ఫ్యామిలీతో కలిసి ఆర్య ఒక భయంకరమైన గ్రామంలో చిక్కుకుంటాడు. అయితే అక్కడున్న వింత మనుషుల నుంచి తన ఫ్యామిలీని రక్షించుకునేందుకు ఆర్య ఎలాంటి సాహసాలు చేస్తాడు అనేది సిరీస్ స్టోరీ.

ఇక తొలిసారి గ్రాఫిక్ నవల ఆధారంగా ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సిరీస్ తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో నవంబరు 24న స్ట్రీమింగ్ కానుంది.



# అదినా చిన్నప్పటి కల

: శ్రీలీల

శ్రీ లీల

టాలీవుడ్‌లో వరుస చిత్రాలతో దూసుకెళ్తుంది శ్రీలీల. ఓ పక్క టాప్ హీరోలతో సినిమాలు చేస్తూనే ఎంబీబీఎస్ కూడా చదువుతోంది. గత నెల 'భగవంత కేసరి' చిత్రంలో విజ్జి పాపగా అలరించిన శ్రీలీల ఈ నెల 'ఆదికేశవ' చిత్రంతో ప్రేక్షకుల్ని పలకరించనుంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు చెప్పింది. ఎంబీబీఎస్ చదవడం గురించి తెలిపింది. "డాక్టర్ కావాలన్నది చిన్నప్పటి కల. డాక్టర్ అవుతానని ఇంట్లో వాళ్లకు మాటిచ్చా. ఆ మాట నిలబెట్టుకుంటా. నటిగా ఉంటూనే ఎంబీబీఎస్ పూర్తి చేసేందుకు రెడీ అవుతున్నా. నటిగా ప్రేక్షకులను అలరించటాన్ని, వేలమంది అభిమానుల అభిమానాన్ని పొందటాన్ని అదృష్టంగా భావిస్తున్నా. దాంతోపాటు డాక్టర్ కావడం అనేది నా తొలి ప్రాధాన్యం. అయితే నా ఒపీనియన్ ప్రకారం.. ప్రతి అమ్మాయికీ వృత్తిపరంగా అలాంటి బ్యాకప్ తప్పక ఉండాలి. నటిగా నా అభినయంతో.. లేదంటే వైద్యురాలిగా చికిత్స అందించడం ద్వారా ప్రజల స్వాంతన ఇవ్వాలనుకుంటున్నా" అని తెలిపారు. ప్రస్తుతం 'ఆదికేశవ', 'గుంటూరు కారం', 'ఉస్తాద్ భగతసింగ్', 'ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్' సినిమాల్లో నటిస్తున్నారు. వైష్ణవ్ తేజ్ హీరోగా నటించిన 'ఆదికేశవ' నవంబర్ 24న విడుదల కానుంది. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈ చిత్రానికి శ్రీకాంత్ ఎన్.రెడ్డి దర్శకుడు.